## సీఎం కేసీఆర్‌కి మల్లన్న జాతర ఆహ్వానం



16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 10, జనవరి, 2023 16 పేజీలు


# చలి పంజా

తగ్గిన ఉష్ణోగ్రతలు

మంచు తీవ్రతతో రాకపోకలకు ఇబ్బంది

పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం

జన జీవనానికి ఇబ్బందులు





2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. గత మూడు రోజులుగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి తగ్గాయి. రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోవడంతో జనం గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 5 గంటలు కాగానే చలి ప్రారంభమవుతుంది. క్రమక్రమంగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదయం 10-11 గంటల వరకు చలి తీవ్రత తగ్గడం లేదు. వివిధ పనులకు వెళ్లే వారు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లాలంటే మరింత ఇబ్బందికరంగా తయారైంది.

## 12న మానుకోటకు ముఖ్యమంత్రి రాక

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటుచేసుకున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు రాష్ట్ర గ్రామీణ, పంచాయితీ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌లు సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయాన్ని, పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు.

## 15లోగా పనులు చేపట్టండి

గద్దెలపై చలువ పందిర్లు, ఆలయం చుట్టూ విద్యుత్ లైట్లు ఉండాలి

జంపన్న వాగులో బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేయాలి

25లోగా పనులన్నీ ప్రొగ్రెస్‌లో ఉండాలి

అధికారుల సమీక్ష సమావేశంలో ఐటిడిఏ పీవో అంకిత్





16లో..

తాడ్వాయి, ప్రభాతవార్త : మేడారం మినీ జాతర సందర్భంగా జనవరి 15లోగా పనులు చేపట్టాలని ఐటిడిఏ పీవో అంకిత్ ఆదేశించారు. మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో ఈవో రాజేందర్ ఆధ్వర్యంలో మినీ జాతరపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



16లో..

జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, జనవరి 9, ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్, డిఆర్వో కూతాటి రమాదేవి తో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో (38) దరఖాస్తులన స్వీకరించడం జరిగింది.

## సిఐ, ముగ్గురు కానిస్టేబుల్స్ సస్పెండ్



16లో..

వరంగల్ క్రైం ప్రభాతవార్త: టాస్క్‌పోర్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిఐ వి.నరేష్‌తో పాటు ఇద్దరు హెడ్‌కానిస్టేబుల్స్ పి.శ్యాంసుందర్, కె.సోమలింగం ఒక కానిస్టేబుల్ బి.సృజన్‌లను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ ఐపిఎస్ ఉతర్వులు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా కమీషనరేట్ పరిదిలోని టాస్క్‌పోర్స్ విభాగంలో సిఐగా విదులు నిర్వహిస్తున్న వి.నరేశ్ సిబ్బందితో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించిన బియ్యం వ్యాపారం చేస్తున్న వ్యాపారులతో కుమ్మక్కై కేసులు నమోదు చేయకుండా అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపనలు రావడంతో సిపి ఎ.వి రంగనాథ్ ఐపిఎస్ విచారణ చేయించి నిజనిర్ధారణ కావడంతో సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

# చలిపంజా

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం 10 గంటల తరువాతే వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం 7-8 గంటలు కాగానే ఇంటి ముఖం పడుతున్నారు. మరో మూడు, నాలుగు రోజులు పాటు చలి తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడంతో జనం ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి ముందు చంకలెత్తలేనంత చలి ఉంటుందని సామెత ఉంది. సదరు సామెత ప్రస్తుతం రుజువు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. సాయంత్రం కాగానే స్వెట్టర్లు, కుళాయిలను ధరిస్తున్నారు. ఉదయం కూడా వాటిని వేసుకునే పనుల్లో నిమగ్నం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో ఇళ్లల్లో ఫ్యాన్లు కూడా వేసుకోవడం లేదు. రెండు, మూడు దుప్పట్లు కలిపి కప్పుకుని పడుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తే చలి తీవ్రత ఎంతగా ఉందో అర్థమవుతుంది. ఫ్రిజ్‌లను కూడా బంద్ చేసి ఉంచుతున్నారు. మధ్యాహ్నం సమయంలో మినహాయిస్తే మిగిలిన సమయాల్లో అంతగా ఉపయోగించడం లేదు. ముఖ్యంగా పూరి గుడిసెలు, రేకుల ఇళ్లల్లో ఉండే వారు చలితో గజగజ వణుకుతున్నారు. వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున కొందరు చలిమంటలు కాపుకుంటున్నారు. అయినప్పటికీ చలి నుండి ఉపశమనం పొందలేకపోతున్నారు. చలికి తోడు మంచు కూడా కురుస్తుంది. మంచు పడుతున్న సమయంలో రహదారులపై ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. చలి తీవ్రమవడంతో ప్రతి ఒక్కరూ రెండు పూటలా వేడి నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. దీంతో మూలనున్న హీటర్లను బయటకు తీసి వాడు తున్నారు. వేడి నీళ్లతో స్నానం చేస్తుండడంతో గ్యాస్ వినియోగం కూడా పెరిగింది. ఇళ్లల్లో బిందెల్లో పోసిన తాగు నీరు సైతం ఒక్కసారిగా చల్లబ డుతుంది. ఇళ్లల్లో నీరు కూడా నిల్వ ఉంచకుండా ఎప్పటి నీరు అప్పుడు వాడుకుంటున్నారు. నీరు నిల్వ ఉండడంతో చల్లబడుతున్నాయి. జలుబు, దగ్గు వస్తున్న నేపథ్యంలో చల్లటి నీళ్ల తాగలేకపోతున్నారు. నీళ్లను వేడి చేసి వడబోసుకుని తాగుతున్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మరికొద్ది రోజుల పాటు చలి తీవ్రత ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఉత్తరాది రాష్ట్రాల్లో సైతం చలి తీవ్రత పెరగడంతో ఆ ప్రభావం కూడా పలు దక్షిణాది రాష్ట్రాలపై పడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

చలి తీవ్రతకు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ రాష్ట్రాలలో విద్యా సంస్థలకు ఈ నెల 15 వరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సెలవులు ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ నెల 13 నుండి 17 వరకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది.

దీంతో కొంత మేరకు విద్యార్థులు చలి నుండి ఉపశమనం పొందనున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు చలి తీవ్రత మరో వైపు మంచు కారణంగా జన జీవనం ఇబ్బందిగా మారింది.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజుకి సన్మానం

ఐనవోలు, జనవరి 09, ప్రభాతవార్త

వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వేముల నాగరాజును కక్కిరాలపల్లి గ్రామ సర్పంచ్ కంజర్ల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించారు. సోమవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఎంపీటీసీ తాటికాయల రమేష్, ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, రైతుబంధు సమితి కన్వీనర్ పడిదల సమ్మారావు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకుతోట యాకయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ అలీ, సోషల్ మీడియా ఇంచార్జీ గూబ అరుణ్‌కుమార్, నాయకులు అలువాల నవీన్, అరూరి బిక్షపతి, చిర్ర రాములు, కాటబోయిన కుమారస్వామి తదితరులు ఉన్నారు.



# 15లోగా పనులు చేపట్టండి



(మొదటి పేజీ తరువాయి..)

మొదటగా ఆయా శాఖల అధికారులను చేపట్టబోయే పనుల వివరాలను తెలపాలని ఏపీవో వసంతరావు సూచించారు. ఈ సందర్భంగా 8 శాఖల అధికారులు వరుసగా చేపట్టే పనులను సభ దృష్టికి తెచ్చారు. ప్రారంభ దశలో పారిశుద్ధ్య పనులు త్రాగునీరు కరెంట్ పనులు రోడ్ల మరమ్మత్తులు జంపన్న వాగులో నల్లాల ఏర్పాటుపై పనులను అధికారులు పీవో దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ముఖ్యంగా ఎనిమిది శాఖల అధికారులు చేపట్టబోయే పనులను తెలపడం బాగుందన్నారు. ఐటిడిఏలోని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పనుల పర్యవేక్షణ చేస్తారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు, మరుగుదొడ్ల మరమ్మతులు చూస్తారు. ఆర్అండ్‌బి అధికారులు అంతర్గతంగా పాడైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేపడతారు. నీటిపారుదల శాఖ అధికారులు జంపన్న వాగులో భక్తుల కోసం నల్లాలను, బట్టలు మార్చుకునే గదులను నిర్మిస్తారు. డీపీవో ద్వారా అధికారులు సిబ్బంది జాతర పరిసరాలలో పారిశుద్ధ్యం లేకుండా పనులు చేపిస్తారు. ట్రాన్స్‌ఫోర్ట్ అధికారులు జాతర పరిసరాలలో కరెంటులో లోటుపాట్లు లేకుండా మరమత్తు పనులను చేపడుతారు అన్నారు. మెరుగైన విద్యుత్ కోసం పది అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేస్తారు. ఆర్‌టిసి అధికారులు భక్తులకు అందుబాటులో బస్సులు ఉండే విధంగా సర్వీసులను నడుపుతారు. ఎండోమెంట్ శాఖ అధికారులు గద్దెల వద్ద భక్తులకు నీడ కలిగించే విధంగా చాలువ పందిర్లను ఏర్పాటు చేసి, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తారు. ఇదీ ఇలా ఉండగా జిల్లాలోని మేడారం పరిధిలో గల కొండాయి, బయ్యక్కపేట, ఐలాపురం, పునుగొండ్ల ఆలయాల్లో చేపట్టే పనులను ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పరిశీలిస్తారని అన్నారు. ఈ పనులను చేసేందుకు రూ.2,82 కోట్లను మంజూరు చేసారని తెలిపారు. పనులను పురోగతులకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పూజార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటో కాల్ పాటించని ఎంపిడివోపై చర్యలు తీసుకోవాలి



నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త

సంక్షేమ కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించాల్సిన ఎంపిడివో దానిని విస్మరించడం బాధాకరమని వెంటనే ఎంపిడివోపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సంఘాల నాయకులు పరికి కోర్నెల్, బట్టు సాంబయ్య, బొట్ల నరేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా శనివారం లెంకాలపల్లి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని పరిశీలించడానికి వచ్చిన ఎంపిడివో స్థానిక సర్పంచ్‌కు బదులుగా సర్పంచ్ భర్తను వెంట తీసుకురావడంతో పాటు మధ్యాహ్న భోజనం వెళ విద్యార్థుల మధ్య భోజనం భుజిస్తూ విద్యార్థులను అవమాన పరిచే విధంగా కాళ్లకు చెప్పులు వేసుకొని వ్యవహరించడం బాధాకరమన్నారు. దీనిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రోటో కాల్ పాటించని ఎంపిడివోపై పంచాయతి కార్యదర్శి ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. వీరి వెంట వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

### సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి




మామునూర్, ప్రభాతవార్త:

ఖిలావరంగల్ మండలం ఎస్ఆర్ఆర్‌తోట బీరన్న కుంటలో సిఐటియు కరీమాబాద్ ఏరియా కమిటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ పల్లం పద్మ రవి, సిఐటియు రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రామిక మహిళా నాయకురాలు మాధవి మాట్లాడుతూ కరీమాబాద్ ఏరియా మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనడం వారి యొక్క కళారూపాలు ప్రదర్శించడం సంతోషం అన్నారు. మహిళలు ఓటు వరకే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో ప్రావీణ్యం సంపాదించి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ముక్కెర రామస్వామి మాట్లాడుతూ అక్క చెల్లెళ్లకు అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారి వారి కళా రూపాలు ఆటపాటలు పేరతో వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే భవిష్యత్తులో ముందుకు వెళ్తారని అన్నారు. అనంతరం కార్పోరేటర్ పల్లంపద్మ రవిందర్ చేతుల మీదుగా పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు గున్నాల ప్రభాకర్, కరీమాబాద్ ఏరియా కన్వీనర్ మూడేల్ల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మీర్ సాజియా, ఐద్వా అధ్యక్షురాలు అప్రాజి వాణి, కార్యదర్శి మాదాసి దివ్య, శ్రామిక మహిళా కార్యదర్శి ప్రవలిక, ఆర్పీలు కృష్ణవేణి, పద్మ, ఎండి జుబేదా, మాషోభి, యాకూబ్ పాషా, మార్గం కిరణ్, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సహకారంతో ముగ్గుల పోటీ

### కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్



మామునూర్ ప్రభాతవార్త జనవరి 09:

గ్రేటర్ వరంగల్ లోని 43వ డివిజన్ పలు కాలనీల్లో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సహకారంతో జనవరి 10న ముగ్గుల పోటీ సంక్రాంతి పండుగ పర్వదిన సంబరాలు నిర్వహించ నట్లు స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ తెలిపారు. ఈ పోటీలకు డివిజన్ ప్రజలు మహిళలు ఆడపడుచులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## విద్యుత్ అధికారిపై పోలీసులకు ఫిర్యాదు

నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త

తమకు ముందస్తు తెలియకుండా విద్యుత్‌ను నిలిపివేయడంపై నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు మండల విద్యుత్ అధికారిని అడిగేందుకు వెళ్లగా వారిని అవమానించారని వాపోతూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నందిగామ ఎస్సీ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ సొంత నిర్ణయం ప్రకారం మాకు రావాల్సిన విద్యుత్ లైన్‌ను రాకుండా నివారించిన మండల విద్యుత్ అధికారి ఇదేంటని అడిగేందుకు వెళితే దాటవేసే ప్రయత్నం చేయ డంతో పాటు నిర్లక్ష్యంగా మాట్లాడటం బాధాకరమని దీనిపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. విద్యుత్ అధికారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తమకున్యాయం చేయాలని నందిగామ ఎస్సీకాలనీవాసులు పోలీసులను కోరారు.

## సిఐ, ముగ్గురు కానిస్టేబుల్స్ సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి..)

సిఐ నరేష్ గతంలో వరంగల్‌లో ఎస్సైగా, కొద్దికాలం క్రితమే సిఐగా వరంగల్ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించే క్రమంలో వసూల్లకు పాల్పడిన ఆరోపనలు ఎదురుకొనడమే కాకుండా విధి నిర్వహనలో ఓవ్యక్తి మరణానికి కారణం అయ్యి ప్రైవేట్ కేసు ఎదురు కుంటున్నట్లు సమాచారం. మరో వివాదంలో పబ్లిక్ వ్యక్తితో గొడవ పడి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు పంచాయితీ తీసుకు వచ్చి పరస్పరం కేసులు పెట్టుకున్న సంఘటన కూడా ఉంది. ఈ మధ్య కాలంలో టాస్క్‌ఫోర్స్ విభాగానికి బదిలీ చేతివాటం అలవాటు మర్చిపోకుండా ఉన్నతాదికారుల ఆగ్రహానికి గురై సస్పెండ్ అయ్యాడు.

# యత్నారంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

## -గ్రామ అధ్యక్షునిగా పెద్దల కిష్టయ్య

*మహాముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యత్నారం గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని నియమించినట్లు సోమవారం ప్రకటించారు. ఈమేరకు నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షునిగా పెద్దల కిష్టయ్య, ఉపాధ్యక్షునిగా వాంకుడోత్ మంగు నాయక్, ప్రధాన కార్యదర్శిగా నునవత్ బొజ్జనాయక్, కార్యదర్శిగా తడండ్ల సురేష్, కోశాధికారిగా పులియల బానయ్య, ఎస్టీసెల్ అధ్యక్షునిగా బూక్య సురేందర్, ఎస్సీసెల్ అధ్యక్షునిగా పులియాల సమ్మయ్య, బీసీసెల్ అధ్యక్షునిగా ముక్కెర మహేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, యత్నారం సర్పంచ్ చీడం సుగుణ, బీసీసెల్ అధ్యక్షుడు అట్టెం రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్, కమ్మరి రాజయ్య, జాడి ఓదేలు, యత్నారం వార్డు సభ్యులు ముక్కెర లావణ్య, పులియాల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం

*మల్హార్‌రావు, జనవరి 9, ప్రభాతవార్త*



గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ విజ్ఞాన ప్రతిష్టాన్ తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక(టిఎస్ఎస్‌టిఎఫ్) హైదరాబాదన ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో మండలకేంద్రమైన తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పది విద్యార్థినీలు శ్రీసాయి చరణ్య ఆంగ్లంలో ప్రథమ స్థానంలో నిలువగా, సాయి శ్రీజ, ఆర్.చాందిని ఆంగ్ల, తెలుగులో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొంది ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా తాడిచర్ల జెడ్పీహెచ్ఎసన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కుమారస్వామి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినీలకు ప్రథమ బహుమతి రూ.1500, ద్వితీయ రూ.1000, తృతీయ రూ.500లతో పాటు మెమోంటోలను అందజేసి శాలువాతో సన్మానించారు. తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ స్కూల్ నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు వి.కుమారస్వామి, ఉపాధ్యాయులు వెంకటనర్సమ్మ, సత్యనారాయణ, జగన్‌నాయక్, శివలింగం, జయభాస్కర్, సవిత మహేష్, వినోద్, అటెండర్ వసంతలు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కొయ్యూర్ ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*మల్హార్‌రావు, జనవరి 9, ప్రభాతవార్త*

కొయ్యూర్ ఎస్ఐగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వి.నరేష్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*మల్హార్‌రావు, జనవరి 9, ప్రభాతవార్త*



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మండల బిఎస్‌పి నాయకులు సోమవారం కొయ్యూర్ ఎస్ఐ వి.నరేష్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..గత కొద్ది రోజులుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ అయినట్లుగా ఆపిల్ కంపెనీ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం, లేదా కేంద్ర ప్రభుత్వాలు చేశాయా లేక ఇతరులు ట్యాపింగ్ చేస్తున్నారా అనేది సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ కందుగుల రాజన్న, మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజ్‌కుమార్, నక్క శ్రీకాంత్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

# నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*కాటారం, జనవరి 9, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నేడు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హులైన లబ్దిదారులు నేరుగా వచ్చి చెక్కులను అందుకోవాలని వారు కోరారు.

# కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

*నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త*



నర్సంపేట కోర్టులో న్యాయవాదులు మెదక్ జిల్లాలో ప్రాపర్టీ అటాచ్మెంట్‌కు వెళ్లిన న్యాయవాది, బెయిలిఫ్‌ల అన్యాయంగా నమోదు చేసిన కేసును రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా సోమవారం కోర్టులో విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సీనియర్ న్యాయవాదులు అంబటి శ్రీనివాస్, తొగరు నర్సింహారెడ్డి, షేక్ రహిమోద్దిన్, కొడిదెల సంజయ్‌కుమార్, రాళ్లబండి లక్ష్మీనారాయణ, దొంతి సాంబయ్య, నారగోని రమేష్, పుట్టపాక రవి, మోటూరి రవి, అంబటి రాజ్‌కుమార్, పొనుగోటి అజయ్, బండి శివ, కంసాని అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా రంగంలో రాణించాలి

*చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త*

పాఠశాల, కళాశాల స్థాయి నుండే విద్యార్థులు, యువకులు క్రీడా రంగాల్లో రాణించాలని ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య సహకారంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఎస్ఐ ప్రారంభించారు. క్రీడా జెండా ఆవిష్కరణ అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో యువకులకు ఎంతో భవిష్యత్ ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రతిభ గల వారు ఉన్నారన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికే కాక స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలోదాత కంది కృష్ణ చైతన్య జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు, వార్డు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, ఎంఆర్‌సిఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి కిరణ్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు మందుల సాగర్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలి

*చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త*



పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని మన ఊరు మన బడి ప్రోగ్రాం రాష్ట్ర డైరెక్టర్ విజయలక్ష్మిబాయి అన్నారు. ఈ మేరకు మండలంలోని అమృతండా పాఠశాలను సోమవారం సందర్శించారు. ఇట్టి పనులు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కావాల్సిన నిధులు ఇతర సామాగ్రి అందుబాటులో ఉన్నాయన్నారు. పనులు పెండింగ్ లేకుండా త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. అంతేగాక ఈ పనుల్లో నాణ్యత లోపించకూడాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెక్టోరియల్ అధికారి సుధీర్‌బాబు, మండల విద్యాశాఖాధికారిని రత్నమాల, ఉపాధ్యాయుడు బానోతు వెంకన్న, సిఆర్‌పి బాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాయక్‌తండా అగ్ని ప్రమాదం

## పూరిల్లు దగ్ధం రూ. పదిలక్షల ఆస్థి నష్టం

*చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త*



ప్రమాధవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు కాలిపోయి పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు హర్యానాయక్‌తండాలో సోమవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన లావుడ్య దేవ్‌సింగ్ కుటుంబం, రోజు మాదిరిగానే సమీపంలోని వ్యవసాయ పనుల్లో ఉన్నారన్నారన్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాట్ సర్క్యూట్ మూలంగా మంటలు ఏర్పడి ఇంటికి అంటుకున్నాయన్నారు. స్థానికులతో పాటు నర్సంపేట అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు ఆర్పిన అప్పటికే పూరిల్లు పూర్తిగా కాలి బూడిదైందన్నారు.

**సర్వం కోల్పోయిన కుటుంబం...**

కాగా ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయారు. ఇంట్లో అమ్మకానికి సిద్దంగా ఉన్న సుమారు 20 క్వింటాళ్ల పత్తి, వస్తుసామాగ్రి, బియ్యం, వడ్లు, నగదు రూపాయలు 40వేలు, బంగారం, వెండి, ఇతర పనిముట్లతో సహా ఇంట్లో ఉన్న వస్తువులన్ని మంటల్లో కాలిపోయాయన్నారు. వీటి విలువ రూపాయలు సుమారు పదిలక్షలు ఉంటుందన్నారు. సర్వం కోల్పోయిన కుటుంబం గుండెలు బాదుకుంటూ రోదించారు. కాగా విషయం తెలుసుకున్న రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ స్వామి వీఆర్ఏలు పడిదెం శ్రీనివాస్, పడిదెం సునిల్‌లు అక్కడికి



చేరుకొని ఘటనపై ప్రాథమిక వివరాలు నమోదు చేసుకున్నారు. కాగా బాదిత కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల యువనాయకులు కంది కృష్ణచైతన్య పరామర్శించి తనవంతు సహాయం అందించి వారికి అండగా ఉంటామని వారికి హామి ఇచ్చారు.




# జాగా ఉండి... నీడ లేనోళ్లు!

**నీడ లేక... జాగ కోసం**

**నిరీక్షించే టోళ్లు**

**రూ.3లక్షల కోసం కొందరు**

**గుడిసె కోసం మరికొందరు**

*పరకాల - ప్రభాతవార్త:*

ఒక వైపు నిరాశ్రయులు జాగా కోసం ఉద్యమం చేస్తున్నారు. ప్రభుత్వ జాగాలో గుడిసెలు వేసుకొని పోరాటం కొనసాగిస్తామన్నారు. నేలాళ్లుగా వారు గుడిసె జాగ కోసం ఆరాటపడుతున్నారు. మరోవైపు జాగా ఉండి రూ. మూడు లక్షలు ఇస్తే నీడ కల్పించుకుంటామని నిరీక్షిస్తున్నారు. రెండు మూడు లక్షలు ఇస్తే నీడ కల్పించుకుంటామని నిరీక్షిస్తున్నారు. రెండు మూడు పర్యాయాలుగా రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీ లొట్ట పెట్ట పెదివిపై నక్కల ఆశ పెట్టుకున్నా చందంగా రూ



మూడు లక్షలు ఇచ్చే పథకానికి తుది రూపం ఇస్తామని నీడ కల్పించే ఊసే లేకుండా పోయింది. ఇందిరమ్మ ఇల్లు పథకం త్వరలో ఎనిమిదేళ్లన్న టిఆర్ఎస్ ప్రభుత్త పాలనలో నీడలేని వారికి ఇల్లు మంజూరు చేసింది లేదని అంటున్నారు. పరకాల శివారులోని కొత్తకుంటను చదును చేయడంతో జాగాలేని వారు అందులో జెండాలు పాతి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారు. వాటిని అధికారులు తొలగించడంతో ఉద్యమాన్ని వివిధ రకాలుగా ఉధృతం చేశారు. ప్రస్తుతం గుడిసె వాసుల పోరాటం నీరాటకంగా కొనసాగుతూనే ఉంది. అర్హులైన నీరాటకంగా కొనసాగుతూనే ఉంది. అర్హులైన నిరుపేదలకు రెండు పడకల ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆశపెట్టారు. ఈ ప్రాంతంలో కొన్ని గ్రామాలలో పంపిణి జరిగింది. అయితే రెండు పడకల పథకం అన్ని ప్రాంతాలలో అమలు కాలేదు. ఆ నిర్మించిన ఇళ్లలో కొందరు కొన్ని ప్రాంతాలలో జబర్దస్తీగా గృహ ప్రవేశాలు చేయడం అధికారులు అడ్డుకోవడం జరిగింది. దీంతో ప్రభుత్వ జాగా ఉంటే రూ. మూడు లక్షలు అన్ని ప్రకటించడం గమనార్హం. ఈ క్రమంలో జాగా ఉన్నప్పటికి ఆర్థిక స్తోమత లేక ఇల్లు కట్టుకోలేని వారికి అపారమైన ఆశ కలిగించింది. సొంత ఇంటి కుల నెరవేరు తుందని సంబరపడ్డారు. కాగా పరకాల ప్రాంతంలో 60 నుండి 100 గజాల జాగా ఉన్నోళ్లు చాలా మంది ముందుకొస్తున్నారు. రూ.3లక్షలు ఇస్తే ఇల్లు కట్టుకుంటామని నీరిక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం తీరు వారి ఆశలన్నీ అవిరి అయ్యేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్‌తోనే దేశంలో గుణాత్మక మార్పు

**కార్యకర్తలతో సమీక్ష సమావేశం**

**నిర్వహించిన ఎమ్మెల్యే**

*పరకాల, జనవరి 9, ప్రభాతవార్త*

దేశంలో గుణాత్మక మార్పు రావాలంటే కేంద్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్, హౌజ్ బుజుర్గ్, నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల ముఖ్య నాయకులతో శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని వారి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణల అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశమంతా విస్తరించాలనే ఆకాంక్ష ప్రతి ఒక్కరిక లోనూ ఉన్నది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



అన్నారు. దేశంలో ఉన్న సంపద ప్రజలందరికి అందాలనే దృఢ సంకల్పంతో బీఆర్ఎస్ ముందుకు సాగుతున్నదని తెలిపారు. దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాడానికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సీఎం కేసిఆర్ నడుం కట్టారని కొనియాడారు. బిజెపి నాయకుల నోటికి ఏది వస్తే అది మాట్లాడటం ఫ్యాషన్‌గా మారిందని ఎద్దేవా చేశారు. ఫ్యాషన్ షోలు వస్తుపోటుంటాయని అలాంటి వారిని పట్టించుకోవద్దన్నారు. బిజెపి నాయకులు కుట్రలకు ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలన్నారు. గ్రామాలలో, వాడలలో బిజెపి నాయకులు తిరుగుతూ చేస్తున్న తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని ప్రజలు నీలదీయాలన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్...**

ఆత్మకూరు మండల నీరుకుళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి సాంబయ్య గులాబీ దళంలోకి చేరారు. వారిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మండల ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, యువ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో హుండి లెక్కింపు

**ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు**


*పరకాల, జనవరి 9, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న కుంకుమేశ్వరస్వామి దేవస్థానములో బుదవారం రోజు ఉదయం 11గంటలకు శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు చేయనున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయ ఆవరణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి అర్చకుల ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు దేవాలయ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఆర్జి పెట్టుకోవాల్సి ఉందిగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దస్తులను ధరించి స్వామివారి సేవలో పాల్గొనాల్సి ఉందిగా తెలిపారు.

# బిజెవైఎం మండల కమిటీ ఎన్నిక

*రాయపర్తి, జనవరి 9, ప్రభాతవార్త*



బిజెవైఎం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెవైఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. రాయపర్తి మండల బిజెవైఎం మండల అధ్యక్షునిగా గోరెంట్ల ప్రభాకర్, మండల ప్రధాన కార్యాదర్శి మంచాల సుమన్‌ను నియమించినట్లు బిజెవైఎం జిల్లా జనరల్ సెక్రటరి నూనె అనిల్, బిజెపి మండల అధ్యక్షుడు వడ్ల కొండ రవి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తగా నిరంతరం పనిచేసే బిజెవైఎం మండల అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ బాధ్యతను పార్టీ సంస్థాగతంగా మండలంలో పెంచుతా బిజెపి ప్రభుత్వ పథకాలను ప్రజలలో తీసుకుపోతామని అన్నారు. మాపై నమ్మకంతో బాధ్యతను సహకరించి బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్నలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, బిజెపి ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బిజెపం నాయకులు గిరికత్తుల వెంకన్న, రాజు, పెండ్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంపై సన్నాహక సమావేశం

*రాయపర్తి, జనవరి 9, ప్రభాతవార్త*

రాయపర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో జీ.కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని ఆయన కోరారు.

# అవినీతి అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

*పర్వతగిరి, జనవరి 9, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్‌లో ఉన్న రేగడి మట్టిని కొంత మంది దళారులు అక్రమంగా తరళిస్తున్నారని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో ఈ గ్రీవెన్స్‌లో ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ టిడిపి మండల అధ్యక్షుడు కట్ట వీరభద్రయ్య బిఆర్ఎస్ మండల నాయకుడు ఎన్నమనేని వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. రిజర్వార్ నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లు నిధులు కేటాయించి రిజర్వాయర్ పనులు పూర్తి చేసి రిజర్వార్‌ను నీటితో నింపవలసిన అధికారులు నీటితో నింపకుండా రిజర్వాయర్‌లో ఉన్న రేగడి మట్టిని ఇటిక బట్టీల కోసం అక్రమ దారులు తరళిస్తున్న స్థానిక ఐబి అధికారులు మట్టి అక్రమ దారులతో కుమ్మక్కై అవినీతి అక్రమలకు పాల్పడుతున్న ఐబి అధికారులు అవినీతిపై సమగ్ర విచారణ జరిపినట్లయితే వాస్తవాలు బయటికి వస్తాయని రిజర్వాయర్ రాగటడి మట్టిని అక్రమం తరళించకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# జర్నలిస్టుకు ఆర్టీసి షాక్!

**ఆదివారం పాసు చెల్లదు!**

*పరకాల- ప్రభాతవార్త*




ఒక జర్నలిస్టు తన భార్య ఆరోగ్యం బాగా లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం పరకాల నుంచి హనుమకొండకు బయలుదేరాడు. తొలుత తన వెంట ఉన్న భార్యకు టిక్కెట్ తీసుకున్నాడు. అనంతరం నాది జర్నలిస్ట్ పాసు అని చెప్పాడు. ఆదివారం నాడు బస్సు పాసులు చెల్లవని ఆ బస్సు కండక్టర్ షాక్ ఇవ్వడం అతని విధి నిర్వాహణలో తీరును ఆవిష్కరం చేస్తుంది. జర్నలిస్టులకు ఇచ్చిన బస్పాసులు 365 రోజులు ఆన్‌లైన్ అనే అవగామన లేకపోవడం గమనార్హం. ఆదివారం ఉదయం పరకాల హన్మకొండ రూటులో చోటు చేసుకోవడంతో ఇక్కడ చర్చీనీయంగా మారింది. పరకాల బస్సు డిపోలో బయలుదేరిన ఆ జర్నలిస్టుకు బస్సుపాస్ చెల్లదని ఏపీ 29జడ్ 2036 నంబర్ గల బస్సులో టికెట్‌కు డబ్బులు వసూలు చేశారని బాదితుడు విస్మయాన్ని వ్యక్తం చేశాడు.

# బీసీ సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*
2023-24ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లుఓ బీసీల సంక్షేమానికి అభివృద్ధికి నిధులు పెంచాలని బీసీ జాక్‌రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేయూ దూరవిద్యాకేంద్రంలో పూలే విగ్రహాల వద్ద బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి నిధులు పెంచాలని సీఎం కేసీఆర్‌కు లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది బడ్జెట్‌లలో బీసీల సంక్షేమానికి కేవలం మూడుశాతం కంటే తక్కువ నిధులు కేటాయించారు. రాబోయే పదవ బడ్జెట్‌లోనైనా బీసీల సంక్షేమానికి నిధులు పెంచడంతోపాటు బీసీ ఎంబీసీ కార్పోరేషన్లకు 12కుల ఫెడరేషన్లకి బీసీల వ్యక్తిగత రుణాల మంజూరుకు బీసీ విద్యార్థుల పూరినత ఫీజు



రియంబర్స్‌మెంట్ చెల్లింపుకి నిధులు పెంచాలని పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద లబ్ధిదారుల సంఖ్యను 300నుంచి వేయికి పెంచాలని 129బీసీ కులాల సమగ్ర అభివృద్ధికోసం క్యాస్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుల సోమిడి అంజన్‌రావు, కన్వీనర్ పాలడుగుల సురేందర్, ధారబోయిన సతీష్, చిన్నాల యశ్వంత్, శృంగారపు వినయ్‌చారి, జితేందర్, ఇమ్రాన్, ధనేశ్వర్ పాల్గొన్నారు.

# ఎల్కుర్తి దళిత భూములను రక్షించాలని కలెక్టర్‌కు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
ధర్మసాగర్ మండలం ఎల్కూర్తి గ్రామంలో 1976 సంవత్సరంలో సర్వే నెంబర్ 160లో స్వర్గీయ ఇందిరాగాంధీ హయంలో యాబై కుటుంబాలకు యాబై నాలుగు ఎకరాల వ్యవసాయ సాగు భూమిని పంపిణి చేశారు. నాటి నుండి నేటి వరకు దళిత కుటుంబాలు భూమిని సాగు చేసుకుంటు పంటలు పండిస్తూ బ్రతుకున్నందున తరుణంలో ఇప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టి భూమిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కోసం యాబై నాలుగు ఎకరాల దళిత రైతుల భూములను బలవంతంగా లాక్కొని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంకు అప్పగిస్తుంది. 2016లో అప్పటి ఆర్డీవో తహసీల్దార్ వారు భూమి సేకరణ చేయడన్ని



ప్రయత్నించి, నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి మాయమాటలు చెప్పి 2022లో భూమి చుట్టు కంచెవేసి భూమి లాక్కునే ప్రయత్నం చేయడం విడ్డూరమన్నారు. అమాకులైన, నిరాక్షరాస్యులైన దళిత కుటుంబాలతో బలవంతంగా ఖాళీ పేపర్ల మీద సంతకాలు చేయించుకొని భూములను అమ్మినట్లు కాగితాలు సృష్టించి పేద దళిత రైతులను భూముల నుండి దూరం చేసే కుట్రలు చేస్తుందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భూములు పోతే మేము ఎట్లా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పుట్ట రవిమాదిగ, చుంచు రాజేందర్, సింగారపు రవిప్రసాద్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరారవు, రాంచందర్‌రావు భూ భాదితులతో కలిసి కలెక్టర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. బాదితులు అబ్రహం, కనకం, ఇజ్రాయిల్, సుదర్శన్, చాగంటి స్వామి, ఇంద్ర రమేష్, జోగు సాంబయ్య, సండ్ర సుధాకర్, నర్సమ్మ, సులోచన రాధ, పాల్గొన్నారు.

# హరినాథరావుకు నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి


*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక ఐటి పరిశ్రమల శాఖ మాత్యులు కేటీఆర్ మామ పాఖాల హరినాథరావు(74) ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు పూలు చల్లి నివాళ్లు అర్పించారు.



ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి కేటిఆర్‌కి ధైర్యం చెప్పారు. హరినాథరావు ఆత్మ శాంతించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బసవ రాజు, సారయ్య, ఎమ్మెల్యేలు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, హరిప్రియ నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండుసుధారాణి, వరంగల్ జడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి చైర్మన్లు నాగుర్ల వెంకన్న, సతీష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మాజీ ఎంపి ప్రొఫేసర్ సీతారాంనాయక్, మాజీ ప్రొఫేసర్ సీతారాం నాయక్, మజీ చీఫ్ బొడెకుంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగడ్డలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
హన్మకొండ నాల్గవ డివిజన్ పెద్దమ్మగడ్డ నుండి పలువురు నాయకులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు ఆధ్వర్యంలో హన్మకొండ నయింనగర్‌లోని నాయిని రాజేందర్‌రెడ్డి స్వగృహంలో నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యార్థుల బలిదానాలను ఆసరాగా చేసుకొని ప్రభుత్వాన్ని చేపట్టాలన్నారు. ప్రజలు టిఆర్ఎస్‌ను నమ్మి అధికారమిస్తే, రాష్ట్ర ప్రజలను యువతను మోసం చేశారని విమర్శించారు. దేశ



ప్రజలు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాల్గవ డివిజన్ అధ్యక్షుడు బి. శ్రీధర్‌యాదవ్, భీమ వినయ్‌డా.ఇ అమర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.




# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 8మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*
కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో వివిధ పరీక్షా కేంద్రాల్లో 8మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీసు కింద బుక్‌చేసినట్లు వీరిలో ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఒకరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరు, లక్సిట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఒకరు, ఉట్నూర్ వాగేశ్వరి డిగ్రీ కాలేజీలో ఒకరు, ములుగు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఒకరు, మహర్షి డిగ్రీ కాలేజీలో ఒకరు, భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఒకరు ఉన్నట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పారదర్శకత జవాబుదారి తనమే ఆర్‌టీఐ ముఖ్య ఉద్దేశం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 9 ప్రభాతవార్త :*




ప్రభుత్వ పాలనలో పాదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారితనమే ఆర్‌టీఐ ముఖ్య ఉద్దేశం అని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో వీసీ ఆచార్య టి.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన అవేర్‌నెస్ ప్రోగ్రాం ఆన్ ఆర్‌టీఐ అనే అంశంపై ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. భారతదేశం అతిపెద్ద గొప్ప ప్రజాస్వామ్యదేశం, సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు అని, జటిలమైన సమస్యను కూడా ఆర్‌టీఐ చట్టం వినియోగం ద్వారా పరిష్కరించుకోవచ్చునని, చట్టంపై అందరికి అవగాహన అవసరం అన్నారు. కేయూ పూర్వ విద్యార్థిని అయినందుకు గర్వపడుతున్నానని, ఆర్‌టీఐ కమిషనర్ హోదాను పొందిన వ్యక్తులలో దేశంలో అతిపిన్న వయసుల జాబితాలో ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. వీసీ ఆచార్య టి.రమేష్ తన ప్రారంభ పలుకులలో ప్రజాజీవితంలో ఒక గొప్ప విప్లవాత్మక మార్పు ఆర్‌టీఐ చట్టం తీసుకవచ్చిందని, ఉద్యోగులలో జవాబుదారి తనం, బాధ్యత, పారదర్శకత పెంచడంలో చట్టం చాలా ఉపయోగపడిందని, చట్టపరిధికి లోబడి ప్రతీ అధికారి పనిచేయాలని, సమాచార హక్కు మానవ హక్కు అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆర్‌టీఐ సెల్‌సంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాస్‌తోపాటు బోధన, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలయాపన లేకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఎలాంటి కాలయాపన లేకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమందు అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన వినతులను డీఆర్‌వో వాసుచంద్రా, డిఆర్‌డివో శ్రీనివాస్‌లు తీసుకొని అట్టి వినతులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఎండబ్ల్యూవో శ్రీనివాస్, డీడబ్ల్యూవో సబితా, డీసీఎస్‌వో సవంతలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



*దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తిష్టవేశాయని దుగ్గొండి, మండల సర్వసభ్య సమావేశం ఎఇపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం దుగ్గొండి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు విద్యుత్ ఏఇ తీరుపై మండిపడ్డారు. విద్యుత్ ఎఇ గ్రామాల్లోని అస్యవస్థమైన విద్యుత్ వైర్లను సరిచేయడం లేదని పలువురు సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, రేవూరి సురేందర్‌రెడ్డి, కొండెం రమాదేవి, నీలం పైడయ్య, విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎస్సారెస్పి కాల్వ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు తమ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు గ్రామాల్లో నీటికి భగీరథ సాగునీరు అందడం లేదని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ల కోసం అర్హులైన దరఖాస్తు దారులు దరఖాస్తు చేసి ఏండ్లు గడుస్తున్నా అధికారుల తప్పిదం వల్ల అర్హులైనటువంటి వారికి పెన్షన్ అందడం లేదని సర్పంచ్ మోడెం విద్యాసాగర్ సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంఇవో చదువుల సత్యనారాయణ, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్‌రాజ్, ఉదయ్‌కుమార్, పశువైద్యాధికారులు రామ్మోహన్, శారధ బాలాజీ సర్పంచ్‌లు పల్లాటి భవాని కేశవరెడ్డి, ముదురకోల శారధ కృష్ణ, నీలవేణి, ఎంపిటిసిలు బండి జగన్నాథం, పిండి కుమారస్వామి, మోర్తాల రాజు, మామునూరి సుమన్, నగబోయిన మమత, మోహన్, చింత లావణ్య యుగేందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, హెచ్ఎఇవో సాంబయ్య, వార్డెన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## యువజన,విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టులను ఖండిస్తున్నాం

*నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త*



ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం న్యాయం చేయాలని కోరుతూ శాంతియుతంగా ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన యువజన విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసేందుకు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యుఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచెర్ల సందీప్ ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు సోమవారం వారి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇష్టానుసారంగా వయ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. అభ్యర్థులకు పరుగుపందెంలో క్వాలీఫై అయిన వారందరికి కూడా మార్కులు కలిపి మెయిన్స్ ఎగ్జామ్స్‌కి అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అలాగే ముందస్తు అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని తక్షణమే ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మెట వర్షన్, దారి రవళి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ రెడ్డి జీవితం ఎంతో ఆదర్శనీయం

*నర్సంపేట, జనవరి 9, ప్రభాతవార్త*



దోపిడి సమాజంలో కారు చీకటిలో శాంతిరేఖ లాగా కామ్రేడ్ బిఎన్ రెడ్డి జీవితం ఎంతో ఆదర్శమని ఆయన ఆశయ సాధనే నేటి కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అన్నారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వార్షికోత్సవ సభ హైదరాబాద్ సందరయ్య పార్కులో జరుగుతున్న సందర్భంగా నర్సంపేట నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వంగల రాగసుధ వాహనాలకు ఎర్ర జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలందరినీ మేల్కొల్పి 3000 గ్రామలకు విముక్తి చేసి 10 లక్షల ఎకరాలను ప్రజలకు ఇచ్చిన పోరాట యోధులు బి ఎన్ రెడ్డి, సమ సమాజ స్థాపన కోసం సామాజిక న్యాయ సాధనకై కమ్యూనిస్టులు ఐక్యం కావాలని జీవితాంతం ప్రజల కనీస హక్కుల కోసం ఉద్యమించిన నేత కామ్రేడ్ బిఎన్ అని ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడాలని వర్గ సామాజిక పోరాటాలను మరింత ఉధృత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి, మోటం సురేష్, కుక్కల యాకయ్య, సదానందం, జన్ను జమున, అఖిల్, మహేష్, సదానందం, రాజు, మోహిత్, అశ్రిత, భారతి, వంశీ, ఈశ్వర్, బాబా రతన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

*నర్సంపేట, జనవరి, 9, ప్రభాతవార్త*



దళితర్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి స్థానిక నర్సంపేటలో సోమవారం అంబేద్కర్ సెంటర్‌లో ఎంఎస్‌పి పార్టీ ప్రతినిధుల సమావేశంలో దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ బెంగుళూరులో జరుగు జాతీయ సదస్సుకు సామజిక ఉద్యమాల పితామహుడు దండోరా దళపతి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జాతీయ సదస్సు ఉద్దేశించి మాట్లాడుతూ కనుక తెలంగాణ ఆంధ్రప్రదేష్ కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు హర్యానా, పంజాబ్, డిల్లీ, ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ప్రగతి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నెక్కొండ, జనవరి 9, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రంలో 2004-2005వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న ఆనాటి విద్యార్థులు నేడు ఒక్క చోట కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం వారికి చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. అశోక్‌కుమర్, సంధ్యారాణి, కర్ణాకర్, కనుక రాజు, విద్యాసాగర్, తిరుపతిరెడ్డి, కిరణ్‌కుమార్, శేషాచారి, విద్యార్థులు, బి.శ్రీనివాస్, ఎఇ ఎం.భరత్, డీ. దీరజ్, కే.రాజు, భద్రు, సరిత, కవిత, సుభద్ర, రమ తదితరులు పాల్గొన్నారు.

## రాభోయేది ఇందిరమ్మ రాజ్యమే

**- ఏఐసిసి సభ్యులు దొంతి**

*నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



ఇటు దేశంలో అటు తెలంగాణ రాష్ట్రంలో రాభోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇందిరమ్మ రాజ్యమే అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దొంతి మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని అదేవిధంగా దేశంలో మోడి పాలనలో మతత్వంతో నిత్యం సంఘటనలు జరగడం బాదాకరమన్నారు. ప్రజలకు సమర్థవంతమైన పాలనను అందించడం ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. దీని కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా ప్రజల్లోకి వెళ్లి ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షునిగా చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చార్ల శివారెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులుగా వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పెంతల కొమురారెడ్డి, మాలోతు మోహన్, కార్యదర్శులుగా జట్టి రాంమూర్తి, మామిండ్ల కొమురయ్య, దుంపల ఇంద్రారెడ్డి, గాదె సుదర్శన్, బొట్ల మొగిళితో పాటు మరికొంత మందిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు దొంతి పేర్కొన్నారు. పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సర్పంచ్ కడ్దూరి కట్టయ్య, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



సావిత్రిబాయిపూలే 192వ జయంతిని పురస్కరించుకొని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులకు ఆదివారం హన్మకొండలోని సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం మండల అధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయురాలు అడ్డగూడూరు పద్మజ, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం ఉపాధ్యాయురాలు సుద్దాల మాలవిని శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతో జ్ఞాపికను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం సావిత్రిబాయిపూలే చరితను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాజిరెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుడికి కన్నీటి వీడ్కోలు

**గజ్జి మల్లికార్జున్ మృతితో విషాదచాయలు**

**మృతదేహానికి జడ్పీటీసీ తుమ్మల హరిబాబు**

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ రావు**

**జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు నివాళులు**

*ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా



నాయకులు గజ్జి మల్లికార్జున్ ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతితో ములుగు జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. మల్లికార్జున్ మృతి విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం దహన సంస్కారాల నిమిత్తం రూ. 15 వేలు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని వారు ధైర్యం నూరిపోశారు. తెలంగాణ ప్రత్యేక రా ష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో మల్లికార్జున్ చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చే వరకు పాదరక్షలు వేసుకోకుండా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆయనకు చెప్పులు ఇప్పించి వేయించడం జరిగిందని అన్నారు. గజ్జి మల్లికార్జున్ అకాల మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గై అశోక్, కో ఆప్షన్ సభ్యులు ఎమ్డీ. బాబర్, ముప్వ రామారావు, కీర్తి రవి, తమ్మల శివ, తాటికొండ శ్రీను, మునిగాల వెంకన్న, చెన న్నమల్ల ఐలయ్య, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నరేష్

**యూత్‌లో పేరు ఉండటంతో జిల్లా పదవి**

*మంగపేట జనవరి09, ప్రభాతవార్త*

మంగపేట మడలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన కోడెల నరేష్‌ని ములుగు జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శిగా సోమవారం ములుగు ఎమ్మెల్యే సీతక్క నియామక పత్రాన్ని ఆమె క్యాంపు కార్యాలయంలో నరేష్‌కు అందించారు. గతంలో చేసిన పార్టీ కార్యక్రమాలే నేడు జిల్లా పదవి వచ్చిందని ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. గతంలో జ్వాలాయూత్‌ను ఏర్పాటు చేసి మంగపేట మండలంలోని గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయడం, కోవిడ్ సమయంలో



కోవిడ్ బారినపడి ఇబ్బందులు పడిన వారిని దాతల సహాకారంతో ఆదుకోవడంతో నరేష్‌కి గుర్తింపు వచ్చింది. ఆయన సేవలను గుర్తించిన కాంగ్రేస్ పార్టీ పార్టీలోకి ఆహ్వానించి గుర్తింపుగల జిల్లా స్థాయిలో పదవి ఇచ్చారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో యూత్ కాంగ్రేస్‌కు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా, వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని తనకు యూత్‌తో సంబంధం ఉన్న వారిని తన మిత్రులను పార్టీలోకి ఆహ్వాని ంచి వారితో కలసి, పార్టీ సీనియర్లతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లెపల్లి శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, సింగిల్‌విండో డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, అయ్యోరి యానయ్య, కురుసం రమేష్, ఉజ్వల్, చెట్టుపల్లి ముకుంధం తదితరులు హాజరైనారు.

# ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ముంజాల**

**మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గజ్జి మల్లిఖార్జున్‌కు నివాళులు**

*ములుగు టౌన్, జనవరి 09, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గజ్జి మల్లిఖార్జున్‌ను బీఆర్ఎస్ పార్టీ



విస్మరించి ఆయన కుటుంబంతో పరిహాసమాడుకుందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కన్వీనర్, జాక్ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ మండిపడ్డారు. ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందిన గజ్జి మల్లిఖార్జున్ అంత్యక్రియల్లో పాల్గొన్న ముంజాల ముందుగా మల్లిఖార్జున్ భౌతికాకయంపై పూలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని, మల్లిఖార్జున్ సేవలను పార్టీ గుర్తించినట్లయితే మంచి పదవి ఇచ్చివుండాలని గుర్తు చేశారు. మల్లిఖార్జున్ కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక పక్షాన అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండెమీది వెంకటేశ్వర్లు తదితరులు వున్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ శివప్రసాద్

*వాజేడు ప్రభాతవార్త:*



వార్త జాతీయ దిన పత్రిక 2023 వార్షిక క్యాలెండర్‌ను వెంకటాపురం సిఐ శివప్రసాద్ చేతులమీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ వార్త పత్రిక నిష్పక్షపాతంగా వార్తలు వ్రాయాలని వరుసగా 4 సంవత్సరాలు క్యాలెండర్ ఆవిష్కరణ చెయ్యటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, వెంకటాపురం వార్త రిపోర్టర్లు దావూద్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎముకలు, కీళ్లవ్యాధిపై ఆదిత్యఆస్పత్రిలో చికిత్సశిబిరం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆదిత్య హాస్పటల్‌ను డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి ప్రారంభించి సంవత్సరం కాలం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం మా ఆదిత్య హాస్పటల్ లో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన సన్‌ఫార్మాటికల్ ఇండస్ట్రీస్ ముంబై వారి సౌజన్యంతో ఎముకల, ఎముకల జాయింట్ నొప్పులకు సంబంధించిన ప్రత్యేక ఉచిత శిబిరంను ప్రారంభించినట్లు ఆస్పత్రి యాజమాన్యం జైనరమేష్ తెలిపారు. ఈసందర్భంగా 50సంవత్సరాల పైబడిన వారి ఎముకల బలాన్ని తెలుసుకోవడానికి ఈ శిబిరాన్ని ఉపయోగించుకోగలరని కోరారు. జనగామ ప్రజలందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఎముకలకు సంబంధించిన వ్యాధుల నుంచి తప్పించుకోగలరని ఆశీస్తున్నట్లు తెలిపారు.




# మల్లికార్జున్ కుటుంబానికి రేండ్ల పరామార్శ

*ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :*



మలిదశ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి మహాత్మ జ్యోతిబాపూలే అవార్డు గ్రహీత రేండ్ల సంతోష్ నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడెమాసి కన్నీటి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ పార్థివ దేహానికి కడసారి వీడ్కోలు పలుకుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన అన్నారు.

# ఆర్‌యుపిపిటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ

*ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :*



ఆర్.యు.పి.పి టిఎస్ క్యాలెండర్ ను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని డీఈఓ కార్యాలయం లో సోమవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిట్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ములుగు జిల్లా అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి సుభాష్, జిల్లా నాయకులు రమేష్, సాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ మామ దశదినకర్మకు హాజరైన

**ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**

*ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :*



జెఆర్‌సి కన్వెన్షన్ సెంటర్ ఫిలింనగర్ హైదరాబాద్ మంత్రి కేటిఆర్ మామ కీర్తిశేషులు హరినాథ రావు దశదినకర్మకు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, కొత్తగూడ మండల అధ్యక్షులు వేణు యాదవ్, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, ఏటూరునాగారం మాజీ మండల అధ్యక్షులు మహేష్‌లు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు హరినాథ్ రావు ఆత్మకు శాంతి కలగాలని అన్నారు.

# ప్రజారక్షణ కోసమే నిఘా నేత్రాలు

## ప్రజల రక్షణే పోలీసుల కర్తవ్యం : ఏసీపీ సంపత్‌రావు

**నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త**

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని అదేవిధంగా ప్రజారక్షణ కోసమే నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు పేర్కొన్నారు. మండలంలోని రుద్రగూడెం, లెంకాలపల్లి, నందిగామ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు నిత్యం ప్రజా రక్షకులే అన్నారు. పోలీసులు అంటే మీతోటి స్నేహితులని భావించి ఎలాంటి భయాందోళనకు గురికాకుండా తమకున్న సమస్యలను పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అనేక రకాల నేరాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ప్రజల సహకారంతో ఈ నిఘా నేత్రాల ఏర్పాటు సాధ్యమైందని ఆయన తెలిపారు. నిఘా నేత్రాల ఏర్పాటుకు సహకరించిన వ్యక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**పేద వృద్ధురాలికి పోలీసులు కట్టించిన గృహాన్ని ప్రారంభించిన ఏసిపి...**

మండల కేంద్రానికి చెందిన పేద వృద్ధురాలుకు స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం ఇల్లు నిర్మించి ఇస్తానని మాటివ్వడంతో పాటు గత పది రోజుల క్రితం ఆ ఇంటిని నిర్మించడంతో సోమవారం ఏసిపి సంపత్‌రావు ఆ గృహాన్ని ప్రారంభించి ఆ వృద్ధురాలికి దుస్తువులతో పాటు ఆ ఇంటిని అప్పగించారు. అనంతరం రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేయడంతో ఎస్ఐని పోలీస్ అధికారులు అభినందించారు. వీరి వెంట గ్రామీణ సిఐ సూర్యప్రసాద్, స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, పోలీస్ సిబ్బంది, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, దళిత సంఘాల నాయకులు పరికి కోర్నేల్, బట్టు సాంబయ్య, స్థానికులు ఊటుకూరి చక్రపాణి, ఎన్నమల్ల నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులను అభినందించిన మండల ప్రజలు...**

ఓ వృద్ధురాలిని దత్తత తీసుకొని ఆమెకు ఇల్లు కట్టించడంతో పాటు దుస్తులను అందజేసి, నిత్యవసర సరుకులను ఇప్పించిన నల్లబెల్లి పోలీసులను మండల ప్రజలు అభినందించారు. పోలీసులు నేరాలను నివారించేందుకు ముందుకు సాగుతూ కాక ఇలాంటి పేదలకు సహాయం అందించడం గొప్ప విషయమని మండల ప్రజలు పేర్కొన్నారు.







# సావిత్రిబాయిపూలే జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు



**దుగ్గొండి, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో అప్పాల నిర్మల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ అప్పాల నిర్మలకు సావిత్రిబాయిపూలే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, పాఠశాల చైర్మన్ నిరోషలు అభినందించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ప్రజలకు సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరాన్నారు. ఈ అవార్డు అందుకున్న నిర్మలను గ్రామ ప్రజలు ఎంతో అభినందించారు.

# ప్రభుత్వం భూమికి పట్టాలిచ్చింది

## రైతు బంధు పథకం వస్తుంది
## అయినా ఆ రైతుల చేతుల్లో భూమి లేదు
## ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపాయె?

**మహబూబాబాద్ రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం 2003, 2012 సంవత్సరాలలో సుమారు 94 మంది దళిత కుటుంబాలకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 60 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఆ భూమిపై పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా మంజూరు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయనైనది. ఆ తదుపరి ఇప్పటివరకు కూడా లబ్ధిదారులకు రైతుబంధు కూడా వస్తుంది. అయితే ఇదంతా మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన కత్తుల మల్సూరు అనే వ్యక్తి అతని కుటుంబ సభ్యుల పేరుతో గత కొన్ని సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టా చేయించుకున్నారని భూమి కోల్పోయిన బాధితులు ఆరోపించారు. అయితే కొన్ని సంవత్సరాలుగా మా భూమిని మాకు ఇవ్వాలని అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని అయితే కత్తుల మల్సూరు అతని కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూమిలో పండించిన పంటను కూడా కౌలు పేరుతో 2 నుండి 3 సం॥లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పలుమార్లు మా భూమిని చూపించాలని మల్సూరుతో పాటు సర్వేయర్‌ను, రెవెన్యూ అధికారులను వేడుకున్నా కూడా స్పందించలేదని ఆరోపించారు. అందుకే మా భూమి మాకు చూపించాలని సోమవారం గ్రామానికి చెందిన భూమి బాధితులు తహశీల్దారు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు కత్తుల ఉపేంద్ర, భాషివంగు సుగుణ, బిర్రు ఇద్దమ్మ, గద్దం విజయ, రాధమ్మ, అరుణ, వెంకటమ్మ, ముత్తమ్మ, ఎల్లమ్మ, పాల్గొన్నారు.



# పనిచేసే వ్యక్తులకు గుర్తింపు ఉంటుంది

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, జనవరి 09, ప్రభాతవార్త:**



పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో బాధ్యతతో విధులు నిర్వహిస్తే గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటి సెల్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సంతోష్ కుమార్, హరీష్‌లకు అత్యుత్తమ పనితీరును గుర్తించి ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేసినందుకు పూర్వ డిజిపి మహేందర్ రెడ్డి కార్యాలయం నుండి వచ్చిన రివార్డులను ఎస్పీ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం విధుల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారిని ఎస్పీ అభినందించారు.

# పాలకుర్తిలో సందడిచేసిన మంత్రులు



**పాలకుర్తి, జనవరి09 ప్రభాతవార్త :**

ఈనెల 12వ తేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సీఎం కేసీఆర్ ప్రారంభం చేయనున్న సందర్భంగా హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వెళ్లే మార్గంలో సోమవారం పాలకుర్తిలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవితలు కాసేపు సందడి చేశారు. మంత్రులు రావడంతో చౌరస్తాలో పెద్దఎత్తున ప్రజాప్రతినిధులు, నేతలు భారీగా తరలివచ్చారు. మంత్రి దయాకర్‌రావు వారిని చూసి కాన్వాయ్ ఆపడంతో వారిని పక్కనే ఉన్న హోటల్‌లోకి ఆహ్వానించారు. ఈనెల 18నుంచి ప్రారంభమయ్యే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మంత్రి దయాకర్‌రావు సూచించారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకోవాలి



**నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త**

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలతో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఎంవోఎంవి రాష్ట్ర పరిశీలకులు ఎస్.విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఇటీవల మరమ్మత్తులతో పాటు పాఠశాలలో సౌకర్యాలు కల్పించిన ఎంపిపిఎస్ పాఠశాలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు సూచనలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆమె ఆదేశించారు. మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని పరిశీలించడంతో పాటు పౌష్టికాహారమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని దీనికి ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణరావు, ప్రత్యేకాధికారి సుధీర్‌బాబు, నోడల్ ఆఫీసర్ ఏ.రామస్వామి, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది, సిఆర్‌పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వినతులను పరిశీలించి పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్

**మహబూబాబాద్, జనవరి 09, ప్రభాతవార్త:**

జిల్లాలో వివిధ మండలాల పరిధిలోని ప్రజలు ప్రజావాణిలో విన్నవించుకున్న వినతులను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన వర్ధానాభేగం వితంతు ఫించను కోసం ధరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం, మహ్మూద్ పట్నం గ్రామానికి చెందిన రైతు తోకల వెంకటయ్య పట్టాదారు పాస్ పుస్తకం కోసం ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, గార్ల మండలానికి చెందిన మంగాలి శంకరమ్మ ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ ఇమామ్ గత కొన్ని సం॥లుగా అద్దె భవనంలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నానని, డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలని కోరారు.



# కార్మిక నాయకుడి తండ్రికి ఘననివాళి

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 09:**

బి.ఎన్.ఆర్.కె.ఎస్ హన్మకొండ డివిజన్ అధ్యక్షుడు గొల్లెన నరేందర్ తండ్రి గొల్లెన ఇద్దయ్య(62) గ్రామం పెగడపెల్లి అనారోగ్యంతో సోమవారం ఎంజీఎం హస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. తన తండ్రి మరణాంతరం శోక సంద్రంలో మునిగిన నరేందర్ కుటుంబాన్ని బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పంజెర్ల కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేముల కొండ సంపత్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూల వీర నర్సింహులు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్, హన్మకొండ జిల్లా కార్యదర్శి మహ్మద్ అజీముద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి జెరిపోతుల భిక్షపతి, ఎండి సలీమ్, అక్బర్ తదితరులు ఓదార్చి నరేందరన కులుంబాన్ని అన్నివిదాలుగు ఆదుకుంటామని హామీఇచ్చి ఇద్దయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించారు.

# కోరమీసాలోడి జాతరకు సర్వం సిద్ధం

**భీమదేవరపల్లి, ప్రభాతవార్త:**

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో ప్రతి ఏటా జనవరి మాసంలో సంక్రాంత్రి పర్వదినం సంధర్భంగా జరిగే బీరభద్రుడి జాతర ఉత్తర తెలంగాణలో ప్రసిద్దిగాంచిన కోరమీసాలోడి జాతరకు అధికారులు సర్వం సిద్ధం చేసారు. స్థలపురాణం ప్రకారం క్రీస్తుశకం 1410లో కేదారి పండితుడు తోలుత ప్రస్థుతం ఆలయం పక్కనే గల కొండపై స్వామి వారిని ప్రతిష్ఠించారు. అప్పటి నుండి 16వ శతాబ్ధం వరకు అతి ఉచ్చ స్థితిలో ఉన్న స్వామివారి ఆలయం క్రమేనా క్షీజనింప సాగింది. అటు పిమ్మట కోంత మంది గ్రామ పెద్దలైన కుమ్మరులు కట్టెలకోసం ఎండ్ల బండ్లు కట్టుకుని కొండపైకి వెల్లారు. కావాల్సిన కట్టెలు పేకరించిన అనంతరం తిరుగు ప్రయానం చేసే క్రమంలో కూడా వచ్చిన ఎడ్లు కనబడక పోయేసరికి ఎడ్లకోసం తిరిగి తిరిగి కుమ్మరులు అనిసిపోయారు. ఆలస్యం కావడంతో కుమ్మరులు కొండపైనే నిద్రకు ఉపక్రమించారు. స్వప్నంలో కుమ్మరులలరు దర్శనం ఇచ్చిన వీరభద్రుడు కొండపై ఉన్న తనను కిందకి తీసుకు వెల్లి ప్రతిష్టించుమని చెప్పి అద్రుశ్యం అయ్యాడు. స్థానిక పెద్దమనుషులు, బ్రాహ్మనులు సలహాల మేరకు స్వామివారిని కొండపై నుండి కిందికి దించే క్రమంలో స్వామివారి ఎడమ కాలు బెనకడంతో వంకరగా ఇప్పటికి భక్తులకు దర్శనంలో అలాగే కనిపిస్తాడు. అప్పటి నుండి స్వామావారి జాతరకు ముందుగా కుమ్మర్ల చేతనే బోనం వండించి స్వామి వారిక నైవేధ్యం పెట్టడం ఆనవాయితీగా వస్తుంది. జనవరి 10వ తేదీన జరిగే బీరభద్ర స్వామివారి కళ్యాణం మొదలై 14న భోగి, 15న సంక్రాంతి పండగ నిర్వహించి భకులు ఎడ్లబండ్లు ప్రదిక్షనతో జాతర మొదలై 18వ తేదీ వరకు గ్రామ పర్యటనతో ముగుస్తుంది. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలనుండి లక్షల్లో భక్తులు వచ్చి మొక్కులు పుట్టెంటుకలు, తమ తమ చెల్లించు కుంటారు. జాతరలో



## నేడే వీరభద్రుడి కళ్యాణ బ్రహ్మోత్సవం

## భక్తుల సౌకర్యాల కోసం అధికారులు ఏర్పాటు

## ఘనంగా అగ్నిగుండాలతో ముగింపు

మిఠాయిల దుకాణాలు, రంగురాట్నాలు, జంతు ప్రదర్శనలు, సర్కస్ ఆగగాల్లు, వ్యాపారాలు 15రోజులు పాటు కోలాహోలంగా కోనసాగుతుంది.

**భక్తులకు సకల ఏర్పాట్లు:**

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ ఆద్వర్యంలో ఎల్కతుర్తి సిఐ అద్యక్షతన 10మంది ఎస్సైలు, వంద మంది సిబ్బందితో బారీ పోలీసుల బందోబస్త ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ ఈవో కిషన్‌రావు తెలిపారు.






# పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎన్‌ఎన్ ట్రస్ట్ చైర్మన్ నన్నపునేని వాణి



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ఎన్‌ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి 176వ ఆరాధనోత్సవములు 11నుంచి 13వరకు రాధాకృష్ణ (మహేశ్వరీ గార్డెన్స్)లో ఉత్సవాల పోస్టర్‌ను ఎన్‌ఎన్ ట్రస్ట్ చైర్మన్ నన్నపునేని వాణి చేతుల మీదుగా ఆవిష్కరించండం జరిగింది. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే సతీమణి నన్నపునేని వాణి మాట్లాడుతూ శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని ఈ ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, భద్రకాళి ఆలయ ప్రధానార్చకులు శేషు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సునీల్ కుమార్, గోరంట్ల మనోహర్, మాజీ మార్కెట్ రమేష్ బాబు,ఇంచార్జులు ఆలయ చైర్మన్ ఎలకంటి సతీష్ కుమార్,పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఎల్లాపూర్ విధ్యార్థుల ప్రతిభ

**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 09:**

నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ 2023 పోటీల్లో హసనపర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ విధ్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సిటోరియా అకాడమి నిర్వాహకులు సయాన్ పాపయ్య ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 12సంవత్సరాల విభాగంలో ఎల్లాపూర్ విధ్యార్థులైన టి.విషిత రెడ్డి, సిల్వర్ మెడల్ డి.హరీష్, వి.సాయి హర్షిని, బ్రాంచ్ మెడల్ ప్రజ్ఞశ్రీ, బ్రాంచ్ మెడల్ ఆర్ రన్‌వి బ్రాంచ్ మెడల్ టి.మహెందర్‌లు సాదించినట్లు గ్రాండ్ మాస్టర్ ఎస్.ఎస్ కాయ్, ఎన్.సదానందం తెలిపారు. ఈ సంధర్బంగా మల్లాపూర్ కరాటే మాస్టర్



రేణికుంట్ల దుర్గాప్రసాద్ అభినందించారు.

# ప్రజావాణిలో సమస్యలపై ప్రజల వినతులు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సొమవారం నిర్వహించిన ప్రనజావాణి కార్యక్రమంలో అదనపు కమీషనర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. నేటి ప్రజావాణిలోమొత్తం 64 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా అందుకున్న ఫిర్యాదుల వివరాలు ఇంజనీరింగ్ విభాగం 15 టౌన్ ప్లానింగ్ విభాగం 33, పన్నుల విభాగం 06, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 04, నీటి సరఫరా విభాగం 05, ఉద్యాన వన విభాగం 1గా వివిధ విభాగాల అధికారులు ప్రజల నుంచి స్వీకరించిన వినతులను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణ రావు ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సీహెచ్ఓ శ్రీనివాస్ రావు, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాస్ రెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అదికారులు, పాల్గొన్నారు.

# 'కంటి వెలుగు'పై అవగాహన సదస్సు



**ఐనవోలు,జనవరి09,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రైతు వేదికలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమమని కొనియాడారు.సీఎం ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎలా చేయాలనే విధివిధానాలను వివరించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, మెడికల్ ఆఫీసర్లు శ్రీనివాస్, సుభాష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండలో విధ్యుత్ లోక్ అదాలత్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 09:**

మండలంలోని కొత్తకొండ గ్రామంలో విధ్యుత్ అదికారులు విధ్యుత్ లోక్ అదాలత్ నిర్వహించారు. సోమవారం కొత్తకొండ విధ్యుత్ సబ్బ స్టేషన్ ఎఈ శిరీష్‌కుమార్ ఆద్వర్యంలో 10వ విధ్యుత్ సమస్యలు నమోదయ్యాయి. పీచర గ్రామానికి చెందిన తుంగల్ల పల్లి మణెమ్మ వృద్దురాలు పేదరికంతో కరెంటు బిల్లు కట్టలేని పరిస్థితిలో వృద్దురాలు కరెంట్ బిల్లు మానవతా దృకృదంతో డిఈ పౌమ్యా నాయక్ మొత్తం బిల్లును చెల్లించారు. ఈ విధ్యుత్ లోకన అదాలత్ కార్యక్రమానికి సి.జి.ఆర్.ఎఫ్ సాంకేతిక సభ్యులు తిరుమల రావు, ఫైనాన్స్ సభ్యులు చరణ్ దాస్, ఎస్ఈ హన్మకొండ బెంకటరమణ, డిఈ సౌమ్యా నాయక్, ఎస్ఎవో హన్మకొండ నవీన్, ఎడిఈ భీమదేవరపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ డ్రైపేజి పనులను సంధర్శించిన బిజెపి శ్రేణులు

## ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు

## నత్త నడుక నడుస్తున్న నగర అభివృద్ధి పనులు

## తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్, ప్రబాతవార్త:**

వరంగల్ తూర్పులోని అభివృద్ధి పనుల్లో తూర్పు ఎమ్మెల్యేతో పాటు అదికార యంత్రాంగం నిర్లక్ష్య దోరణి అవలంబింస్తోందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని అండర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జరుగుతున్న పనులపై స్తానిక బిజెపి శ్రేణులతో సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిధుల నుండి విడుదలైన 75కోట్ల అభివృద్ధి నిదులతో శివనగర్‌లోని చేపల మార్కెట్ నుండి మైసయ్య నగర్ నుండి ఫోర్ట్ వరంగల్ అగర్తాల వరకు రైలింగ్ పద్ధతిలో జరుగుతున్న నిర్మాణం పనుటు పూర్తిగా నత్త నడకన నడుప్తున్నాయని అన్నారు. ఖిలా వరంగల్ నుండి నిత్యం మార్కెట్ కు వెల్లే ప్రజలకు నరక యాతన అవుతుందని అండర్ గ్రౌండ్ డ్రైనేజిపై నిర్మించాల్సిన సిసి రోడ్డు గత మూడు సంవత్సరాలుగా కాలయాపన కావడంతో రాకపోకల్లో ప్రజలకు వాహనదీరులకు అనేక ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. రాష్టనాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ అండర్ రైల్వే ప్రాంత ప్రజలు రెండుమూడు సంవత్సరాలుగు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని, అండర్‌గ్రౌండ్ నిర్మాణం ఆలస్యం కావడంతో ఈ ప్రాంత ప్రజలకు మంచి నీటి సమస్య విపరీతంగా ఉందని పనులు వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. నల్ల పన్నులు మాత్రం ముక్కుపిండి వసూల్ చేస్తున్నారని అదికారులు అదికార ప్రజాప్రతినిదులు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షుడు బైరి శ్యాంసుందర్, 35వ డివిజన్ అధ్యక్షుడు ఇనుముల అజయ్, జిల్లా ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, కార్యదర్శి సుమన్ ఖాత్రి, సోషల్ మీడియా కన్వీనర్ ఆదెపు వెంకలేశ్వర్లు, బిజెపి నాయకులు మాదాసు రాజు, కొత్తపెల్లి రాజేశ్, ఉప్పల శ్రీనివాస్, సుంచు కిరణ్, అపురూప రజినీష్ నేత, ఒంటెల ప్రసాద్, మాచర్త రవిందర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

## ఏకాగ్రతతో లక్ష్య సాధన

*జనగామ రూరల్, జనవరి9 ప్రభాతవార్త :*



మా ఇల్లు ఆధ్వర్యంలో స్ప్రస్ ఇన్ఫోటెక్, మై తెలంగాణ సహకారంతో జనగామ జిల్లా చౌడారం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మా ఇల్లు సంస్థ మోటివేటర్, స్పీకర్ జంగం శివకుమార్ సుమారు మూడుగంటలపాటు ప్రేరణాత్మకమైన స్ఫూర్తి నింపే క్రమశిక్షణ విలువలు, చదువు విలువలు, సామాజిక బాధ్యతలు, కుటుంబ విలువలు వంటి పలుఅంశాలపట్ల విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విస్తృత ఉపన్యాసం ఇచ్చారు. ప్రస్తుత విద్యార్థుల్లో సన్నగిల్లుతున్న విద్యాలక్ష్యాలను ప్రేరేపిస్తూ సేవాభావం గొప్పతనాన్ని తెలియచేయడానికి ఈ మోటివేషన్ క్లాసును ఏర్పాటు చేశామని తెలియచేశారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు చదువు క్రమశిక్షణపట్ల ఉదాసీన వైఖరిని తొలగించడానికి ఈ మోటివేషన్ తరగతులు ఎంతగానో ప్రయోజనమని పిల్లలకు ఎంతో ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో రాణి, మా ఇల్లు సంస్థ తరుపున పుష్పరాణి, విజేత, మౌనేశ్వరి, కన్నయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులతోపాటు ఉపాధ్యాయినిలకు కూడా ఎంతో స్ఫూర్తి కలిగిందని ఉపాధ్యాయులు తెలియచేశారు. మేము ఇలా కార్యక్రమ నిర్వహిస్తున్నాము మీ సహకారం కావాలి అని అడిగిన వెంటనే చేయూతనిచ్చి ముందుకు వచ్చిన వేణుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోర్టు ఏర్పాటుకు కృషిచేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి9 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో కోర్టు ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే రాజయ్య కృషిచేయాలని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలు అవస్థలు చూడలేక వారి సౌకర్యార్థం కోర్టు మంజూరైందని తెలిపారు. కానీ స్థానిక ఎమ్మెల్యే అలాగే టీఆర్ఎస్ నాయకుల సహకారం లేకపోవడంతో కోర్టు ఏర్పాటు జరగడ లేదని అన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి కోర్టు ఏర్పాటుకు కృషిచేయాలని వినోద్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీడి రామచంద్రం, నలిమేల ఎలియా, సుదర్శన్, మారపాక డానిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీయుజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్

*జనగామ టౌన్, జనవరి9 ప్రభాతవార్త :*

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు టీజీయుజీ సెటి-2023 (తెలంగాణ గురుకుల అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) పరీక్ష నిర్వహించేందుకు గాను దరఖాస్తుల ఆహ్వానం కొరకు కళాశాల ప్రాంతీయ సమన్వయ అధికారి డీ.ఎస్.వెంకన్న, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ మార్చి 2023లో పూర్తిచేసే విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులు బీకాం సీఏ, బీకాం జనరల్, బీఏ హెచ్ఈపీ, బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎంపీసీఎస్, బీఎస్సీ ఎంస్టాటిస్టిక్, బీఎస్సీ ఎంజడ్‌సి, బీఎస్సీ బీజడ్‌సీ కోర్సులు ఉన్నాయన్నారు. వివరాలకోసం కళాశాల వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

# మోడీకో హఠావో కేసీఆర్‌కు బిటావో

### ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి9 ప్రభాతవార్త :*

కేసీఆర్ దేశ ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంబానికి, ఆదానికి లాభం చేకూర్చుటకు బీజేపీ ప్రభుత్వం నల్లచట్టాలను తీసుకవచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్రంలోని రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కుట్ర పన్నుతుందని అన్నారు. శ్మశానికి మోసుకపోయే పల్లకి కి కూడా కేంద్రం జీఎస్‌టీ వేస్తుందని విమర్శించారు. ఆంధ్రోళ్ల పాలనలో తెలంగాణ ఏమాత్రం అభివృద్ధి చెందలేదని కేసీఆర్ ద్వారా



రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. అందుకే నియజకవర్గ అభివృద్ధికి తిరిగి 130కోట్లు మంజూరు చేసిన గొప్ప మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అన్నారు. 1001రెసిడెన్షియల్ పాఠశాలలు, సాదాబైనామా ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధి పనులకు రెండుకోట్ల 80లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల 18నుంచి వందరోజులు రెండవ దశ కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కంటివెలుగు కార్యక్రమానికి అందరు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాటికొండ సురేష్, గోవింద్ అశోక్, బొల్లు లక్ష్మీ, మాచర్ల మమత, చింత శ్రీనివాస్, తాటికొండ రమేష్, ఆకారపు అశోక్‌కు చెందిన దళితబంధు యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామైక్య భవన నిర్మాణానికి 20లక్షల నిధులను మంజూరు చేశారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, జిల్లాస్టాండింగ్ చైర్మన్ మారపాక రవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీలు కందుల రేఖగట్టయ్య, గాదెపాక సుధాకర్,సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, ఎంపీవోసుధీర్‌కుమార్, ఈవోసత్యనారాయణ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం

*కొడకండ్ల, జనవరి9 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో 30సంవత్సరాలుగా వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న సున్నపు శ్రీనివాస్ (46) ప్రమాదవశాత్తు కరెంట్ మోటారు దగ్గర కరెంట్‌షాక్‌కు గురై మృతిచెందాడు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ భార్య, అతడి ముగ్గురు పిల్లలను ఆదుకోవాలని గ్రామానికిచెందిన వార్డు మెంబర్ గ్రూపులలో వచ్చిన మెసేజ్ పెట్టగా గ్రామంలో పనిచేస్తున్న స్థానికప్రభుత్వ ఉపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ ముందుకు రాగా, అతని అకౌంట్‌కు 49మంది సభ్యులు వారికి తోచిన విధంగా ఆర్థికసాయం అందించారన్నారు. మొత్తం రూ.52,500లను శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సోమవారం అందించడం జరిగిందని, బాధితులకు అండగా నిలిచిన వారిని గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో పొన్నం వెంకన్న, కోటగిరి అనిల్, మైరెడ్మీర్ పాఠశాల కరస్పాండెంట్ ప్రసన్నకుమార్, మురారిశెట్టి అంజయ్య, బొల్లిమహేష్, చిర్రాల వెంకట్రామనర్సయ్య, చెన్న భాస్కర్ పాల్గొన్నారు.

## కంటివెలుగును విజయవంతం చేయాలి

*పాలకుర్తి, జనవరి9 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలోకంటివెలుగు కార్యక్రమంపై మండలస్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఈ నెల 18న ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి పొరపాట్లు జరగకుండా గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్, ఎంపీడీవో వి.అశోక్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## సీపీఐలో పలువురి చేరిక

*జఫర్‌గడ్, జనవరి9 ప్రభాతవార్త :*



మండలంలోని తీగారం గ్రామంలో 32కుటుంబాలు సీపీఐ పార్టీలో చేరారని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ పార్టీ అనేక పోరాటాలు ఆందోళనలకు ఆకర్షితులై పార్టీలో చేరడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లోజరిగే ఉద్యమాలకు ప్రజానీకం ఉవ్వెత్తున పాల్గొనాలని పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లోజరుగుతున్న భూపోరాటాలకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు గట్టుమల్లు కలకోట రాజయ్య, ఎల్లయ్య, కొమురయ్య, వెంకన్న, సరిన్, మహేష్, రాజు, ఎలేంద్ర శ్రీను, నర్సయ్య, రజిత, రేణుక, పెద్దసంధ్య, రాజమ్మ, ఎల్లమ్మ, యాకయ్య, యాదయ్య, కవిత, శ్రావణి, జ్యోతిబాబు, కళ్లంబాబు, ఎలుమకంటి క్రాంతి పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*పాలకుర్తి, జనవరి9 ప్రభాతవార్త :*

ఈనెల 13, 14వ తేదీలలో జరిగే టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను సోమవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సంఘం మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యల సాధనకోసం హక్కుల పరిరక్షణకు పోరాడుతున్న టీయుఎఫ్ మహాసభలను దిగ్విజయం చేయాలని అలాగే 317జీవో సమస్యలను పరిష్కరించాలని మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రమోషన్లు బదిలీలు ఈ సెలవులలో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.హేమలత, నర్సయ్య, వెంకట్, శోభారాణి, రమేష్, డి.రాములు, బలరాం ఉప్పలయ్య, సిహెచ్.అశోక్,వై.నాగయ్య, మధుప్రసాద్, వై.విజయరాణి, ఆర్.సరస్వతి, జయశ్రీ, సునీత పాల్గొన్నారు.

# సీసీఐ వాణిజ్య పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభం

*రఘునాథపల్లి, జనవరి9 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని హరిహర కాటన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం సీసీఐ వాణిజ్య పత్తికొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జోనల్ మేనేజర్ అమరనాథ్‌రెడినడ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిరైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పత్తిని సీసీఐ వారికి అమ్ముకోవాలనుకునే రైతులు ముందుగా పట్టాపాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్, ఆధార్‌కార్డు ద్వారా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. సీసీఐ వారు గ్రేడ్1 పత్తికొనుగోలు చేసే సమయంలో ఏ రోజు రేటు ఆ రోజు సీసీఐ నిర్ణయించిన ధరప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పత్తికొనుగోలు అనంతరం నాలుగైదు రోజుల్లో సీసీఐ ద్వారా రైతులకు వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మండలకేంద్రంలోని హరిహర కాటన్ జిన్నింగ్ మిల్లింగ్‌లో ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఐ ఏజీఎం సచిన్ షిండే, మేనేజర్ మూర్తి, ప్రవీణ్, సీసీఐ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌రావు, కూరెల్లి ఉపేందర్, కూరెల్లి వేదకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుస్వరాజ్యవేదిక ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో సోమవారం రైతుస్వరాజ్యవేదిక ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు జిల్లా కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్ అద్యక్షత వహించగా జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, తెలంగాణ జన సమితి అద్యక్షుడు రత్నం కిరన్, మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, యువైఎఫ్ జిల్లా నాయకులు అక్కల బాపు, ములుగు జిల్లా



సాధన సమితి అద్యక్షుడు ముంజల బిక్షపతి, తైనేని సరోజన, గొర్ల పెంపకం దార్ల సంఘం అద్యక్షుడు శేపూరి ఓదెలు, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నాయకులు పొనగంటి మదుకర్, యంసిపిఐ నాయకులు బుర్రి కుమారస్వామి, రైతు ఆత్మహత్యల కమిటీ నాయకులు చిలుముల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రైతు స్వరాజ్య వేదిక ఆద్వర్యంలో చేసిన రైతు ఆత్మహత్యల గణంకాలను ప్రతి పక్షంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ ఉపయోగించుకొని అధికారంలోకి రాగానే రైతు స్వరాజ్య వేదిక వాల్లను ఉరికించి కొడతామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడటం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ ఉపసర్పంచ్ అంతిమయాత్రలో పాల్గొన్న శ్రీధర్‌బాబు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



మండలంలోని చింతకాని మాజీ ఉపసర్పంచ్ ముక్కెర స్వామి మృతి చెందగా పార్థీవ దేహనికి పూలమాల వేసి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నివాళులర్పించారు. అదేవిధంగా పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ముక్కెర స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీధర్‌బాబుతో పాటు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, చింతకాని సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్(బాబా), మాజీ ఎంపిటిసీ కొసరి భాస్కర్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, అజ్మీరా శ్రీకాంత్ నాయక్, మేడిపల్లి కిరణ్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### -ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు కాటారం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. 30నెలలుగా సమ్మె చేసిన అనంతరం విధుల్లోకి తీసుకున్నా కానీ వేతనాలు మాత్రం రావడం లేదని శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## సేవలాల్ మండల కమిటీ ఎన్నిక

### -మండల అధ్యక్షునిగా అజ్మీరా వేణు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



సేవలాలన సేన మండల కమిటీని సోమవారం జిల్లా కన్వీనర్ భూక్య సురేష్ నాయక్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షునిగా అజ్మీరా వేణు, ఉపాధ్యక్షునిగా భూక్య ప్రకాష్, మండల మహిళా అధ్యక్షురాలుగా లావుడియ కల్య, ఉపాధ్యక్షురాలుగా అజ్మీరా కవిత, ప్రధాన కార్యదర్శిగా హట్కర్ సారక్క, విద్యార్థి సంఘం అధ్యక్షునిగా లావుడియా విజయ్, ఉపాధ్యక్షునిగా అజ్మీరా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ సంతోష్, యువసేన మండల అధ్యక్షునిగా భూక్య అనిల్, ఉపాధ్యక్షునిగా అజ్మీరా రాజేందర్, మండల యువసేన ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా శోభన్ నాయక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మధూకర్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దారావత్ శారధ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జాడి కీర్తిబాయి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బోడ పద్మ పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను కలిసిన ఎంపిపి సమ్మయ్య

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

కాటారం మండల నూతన తహశీల్దార్‌గా లక్కాకుల జివాకర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టగ కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో పూలే బోకేను అందజేసి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేయాలని, భూసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రీందర్ రావు, వీరాపూర్ సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, కుమ్మరి అశోక్, కుంభం రమేష్ రెడ్డి, గడ్డం కొమురయ్య, గడవేని దేవేందర్,దాదామియా తదితరులు ఉన్నారు.




## అయ్యప్ప ధీక్షాపరులకు అన్నదానం చేసిన భూపెల్లి దంపతులు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం సామూహిక భిక్షలలో భాగంగా బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు దంపతులు అయ్యప్ప ధీక్షా పరులకు అన్నదానం(భిక్ష)ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా స్వామి వారి నైవేద్యం ఆలయంలో పలు ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు డా.ఎలుబాక సుజాత, గాలి సదువలి, సమ్మయ్య, మెరుగు శేఖర్, బోడ ఏడుకొండలు, భూపెల్లి రాకేష్, సుమన్, ఏనుగు రమేష్, గడ్డం ప్రదీప్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అయ్యప్ప ధీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో వీధి కుక్కలకు పశువైద్య చికిత్స

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో వీధి కుక్కలు కొన్ని రోగాల భారిన పడి వీధుల వెంట తిరుగుతుండడంతో పలువురు కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌తో పాటు పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకు వచ్చారు. కాగా సోమవారం అట్టి వీధి కుక్కలను పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులచే పట్టి కాటారం మండలకేంద్రంలోని పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. దీంతో స్థానిక పశు వైద్యాధికారి డా.రాకేష్ శర్మ, సిబ్బంది సహాయంతో వాటికి చికిత్స కల్పించారు. వీధి కుక్కలను పట్టించి చికిత్స అందించడంతో కాటారం గ్రామ పంచాయతీ సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పంచాయతీ పాలకవర్గానికి ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 'కళ్ళుండి చూడలేని..కాంగ్రెస్ నాయకులు'

మొగుళ్లపల్లి, జనవరి 9, ప్రభాతవార్త

కళ్లుండి చూడలేని కాంగ్రెస్ నాయకులారా మీకు నియోజకవర్గంలో వేల కోట్లతో జరుగుతున్నా అభివృద్ధి కనిపించడం లేదా అని బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం రాజు గౌడ్, మండల కన్వీనర్ వేశాల రాజు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పూటకో పార్టీ మారుస్తూ, ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటున్న గండ్ర సత్యనారాయణ రావు బిఆర్ఎస్ పార్టీపై, నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై, మండల నాయకత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే పద్ధతి మార్చుకోవాలని, లేనిచో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. వేల కోట్లతో నియోజకవర్గంలో చేస్తున్నా అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనబడడం లేదా, కళ్లుండి చూడలేని గుడ్డివారి వలే మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆకినపల్లి ఎంపిటీసీ తొంటాల రాజేశ్వరి-సంపత్, మండల యూత్ ఉపాధ్యక్షులు జన్నె రాజు, బిఆర్ఎస్ నాయకులు గడ్డం చందు, సతీష్, దేవుని కుమార్, పాల రవి, చంద్రబోస్, మొగుళ్లపల్లి మండల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ బియ్యంను ఎత్తివేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమే..

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

మహముత్తారం, జనవరి 9, ప్రభాతవార్త

దేశంలో సబ్సిడీ బియ్యంను బిజేపి ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఈమేరకు సోమవారం మహముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పాలకుర్తి మాధవికి వినతిపత్రాన్ని అందజేశారు. దేశంలో ఆహర సంక్షోభం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యంతో పాటు సబ్సిడీ బియ్యంను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గూడెల్లి శ్రీకాంత్, చింతల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తాటిచెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు కాలుజారి పడి మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మాదారపు రవీందర్ గౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు. తన వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో కాలు విరిగినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదేలు డిమాండ్ చేశారు.

## ఆధ్యాత్మిక భావాలతో ఏకాగ్రత అలవడుతుంది


చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త



విద్యార్థులు ఆధ్యాత్మిక వాంతియుత భావాలు పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతో ఏకాగ్రత అలవడుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారి అన్నారు. మండలకేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు పరకాల శాఖ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజల్లో ఆధ్మాత్మిక క్రాంతి అనే శాంతిని తీసుకువచ్చేందుకు సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు స్నేహ, రాజేశ్వరరావు, కే.రమేష్, నరేష్, నరేందర్, సాయిరెడ్డి, శృంగారపు రంగాచారి, ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్ రావును కలిసిన జెడ్పీటీసీలు

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల జెడ్పీటీసీలు గొర్రె సాగర్, జోరుక సదయ్య, పులి తిరుపతి రెడ్డిలు సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తమ మండలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. వారివెంట సాయిని విజయ-ముత్యం, మాజీ ఎంపిపి రఘుపతి రావు తదితరులు ఉన్నారు.

## మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త

సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ జన్మదినాన్ని మిట్టపల్లి మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైద్యులు ప్రవళిక, శ్రీకాంత్, మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి

-పిఆర్‌టియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్

చిట్యాల, జనవరి 9, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిఆర్‌టియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ డిమాండ్ చేశారు. మండలంలోని చల్లగరిగ హైస్కూల్‌లో మండల అధ్యక్షుడు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ కోడెపాక రఘుపతితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ..పాటశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాటశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని కోరారు. అనంతరం ఎంఈఓ రఘుపతిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామ్ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రావు, గోవిందు సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు రహీం పాషా, విజయ సాగర్, వెల్దండి హనుమంతు, శ్రీకాంత్, సుజాత, తడక ప్రవీణ్, మండల బాధ్యులు శైలజ, సతీష్, రాజేంద్రప్రసాద్, మారం తిరుపతి రెడ్డి, భుజేంద్ర చారిలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో జాబ్‌కార్డుకు ఆధార్‌కార్డు సీడింగ్ పూర్తి చేయాలి

-అదనపు గ్రామీణాభివృద్ధి అధికారిణీ మంజుల దేవి

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలందరి జాబ్‌కార్డులకు ఆధార్ కార్డు సీడింగ్‌పై సమీక్షా సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారిణీ మంజుల దేవి మండలంలోని ఓప్రత సహాయకులు, సాంకేతిక సహాయకులకి ఆధార్‌కార్డ్ సీడింగ్‌పై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ రాజ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజుల్లో ఉపాధి కూలీల జాబ్‌కార్డులకి ఆధార్‌కార్డు సీడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ బేస్‌డ్‌తోనే పేమెంట్(ఏబిపి) చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో ఉపాధి ఏపిఓ ఎన్.వెంకన్న, ఈసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండల స్థాయి భోదనోపకరణాల మేళ

భూపాలపల్లిరూరల్, జనవరి 09, ప్రభాతవార్త

భూపాలపల్లి మండల స్థాయి భోదనోపకరణాల మేళ కార్యక్రమం సోమవారం నోడల్ ఆఫీసర్ మందల రవీందర్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంకు ఎంపిపి మందల లావణ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలు కరోనా వలన పిల్లల అభ్యసన సామార్థ్యం తగ్గిందని, వారిలో అభ్యసన సామార్థ్యాలు పెంపోదించుటకు వివిధ రకాల కృత్యాలను తక్కువ ఖరీదులో వినూత్నంగా పిల్లలు ఆకట్టుకునేలా తయారు చేసిన ఉపాద్యాయులను అభినందించారు. ప్రతి కృత్యం అత్యద్బుతంగా సృజనాత్మకంగా తయారు చేసి తరగతి గదిలో ప్రదర్శించి బోధన చేయాలని సూచించారు. వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్‌రెడ్డి, ఎంఈఓ దేవా, కాంప్లెక్స్ మోడల్ ఆఫీసర్ వాణి, రషీద్, ఏఎంఓ లక్ష్మణ్, సైన్స్ అధికారి స్వామి, జడ్జీలుగా వ్యవహరించిన రఘుకుమార్, రాజు, రఘునందన్, రామయ్య, స్వామి, కిషన్‌రెడ్డి, కుసుమ క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



## టీపీయూఎస్ క్యాలండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) క్యాలండర్‌ను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జడ్పీ సీఈఓ ఎం రఘువరన్, గణపురం తహసీల్దార్ కే సత్యనారాయణ, సింగరేణి డీజీఎం సివిల్ సత్యనారాయణ, ఎస్ఈ క్రిష్ణప్రసాద్, ఎక్సైజ్ సూపరెండెంట్ శ్రీనివాస్, జెన్‌కో అధికారులు ఇందిరాదేవి, రాజ్‌కుమార్, పిట్ట ఉమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 2023 క్యాలండర్‌ను ఆవిష్కరించిన అనంతరం జడ్పీ సీఈఓ రఘువరన్ మాట్లాడుతూ పద్మశాలీ ఉద్యోగులు ఉన్నతంగా మెలగాలని, సేవా భావంతో ఒకరికొకరు సహకరించుకోవాలని, పేద పద్మశాలీ కుటుంబాలను ఆదుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరినాథ్, నాయకులు పాసికంటి రవికిరణ్, బిట్ల రాజారవితేజ, చిందం దయాకర్, సురేఖ, తాటిపాముల రాజేందర్, శకుంతలాదేవి, పేరాల రవి, తన్నీరు ప్రకాష్, దాసి విశ్వనాథం, తుల శ్రీనివాస్, కుసుమ సుధాకర్, కొలిపాక ప్రసాద్, దుంపరాజు, రాణాప్రతాప్, బత్తుల శ్రీనాద్, వంగ కుమారస్వామి, ఆడెపు సంతోష్, బడుగు వెంకటేశం, వెల్దండి శ్రీహరి, మోతుకూరు ప్రశాంత్, తుల అనిల్, బేతి వెంకటేశ్వర్లు,. అంకం సురేష్, అరుణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, భావనరుషి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త

జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహించే మెగా ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. పట్టణంలో సోమవారం ముగ్గుల పోటీలకు సంబందించిన పోస్టర్‌ను కౌన్సిలర్‌లతో కలసి విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యంలో జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నందున మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 13న నిర్వహించే పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందల లావణ్య, అర్బన్ మహిళా అద్యక్షురాలు తిరుపతమ్మ, కౌన్సిలర్‌లు దార పూలమ్మ, పానుగంటి హారిక, మేకల రజిత, పిల్లలమర్రి శారద, కుర్మిళ్ల రజిత, కో ఆప్షన్ మెంబర్ కమల, నాయకురాల్లు స్వాతి, భాగ్యలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# నా చివరి శ్వాస వరకు మానుకోట ప్రజలతోనే ప్రయాణం: ఎమ్మెల్యే శంకర్ నాయక్



మహబూబాబాద్, ప్రభాతవార్త: ప్రజల కోసం అన్నింటిని భరించాను మహబూబాబాద్ ప్రాంత అభివృద్ధి ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా తక్కువ కాలంలో గత పాలకులు చేయలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మానుకోట రూపురేఖలు మార్చిన ఘనత ఈ ప్రభుత్వందేనని నా చివరి శ్వాస వరకు మానుకోట ప్రజలతోనే ప్రయాణం చేస్తానన్నారు. ఈ నెల 12న జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న నేపధ్యంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిస్థాయిలో మారాయంటే అది సిఎం కృషి వల్లనే జరిగిందని, గతంలో రోడ్లన్ని ఇరుకుగా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి చెందాయన్నారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, 300 పడకల ఆసుపత్రి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, దాని వెనుక నా కష్టం, నష్టం నాకు తెలుసని ఎన్ని అవమానాలు, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ప్రజల కోసమే పనిచేస్తున్నానని పేర్కొన్నారు. అందుకు ప్రజలంతా కేసీఆర్ పరిపాలనపై ఆలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ సూదగాని మురళి, బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గీతకార్మికునికి తీవ్ర గాయాలు



మరిపెడ, జనవరి 09, ప్రభాతవార్త: తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పామర్తి మల్లేష్ గీత కార్మికుని వృత్తిలో భాగంగా రోజువారిగానే తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారి కిందపడడంతో తీవ్రగాయాలై అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గీతపనివారల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ వారిని పరామర్శించి క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, బాపుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

మరిపెడ, జనవరి 09, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని తన నివాస గృహంలో వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో, అంధత్వంతో బాధపడుతున్న వారు ఈ నెల 18న ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా కళ్లజోడు తీసుకోవాలన్నారు. మొదటి విడత కంటివెలుగులో అద్భుతమైన ఫలితాలు వచ్చినందున రెండవ విడత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

## దేశంలోనే మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 09, ప్రభాతవార్త: భారత దేశంలోనే మొట్టమొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా ఎన్నో సేవలు అందించారని మైనార్టీ జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో ఫాతిమా 192వ జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ఇమాముద్దీన, వక్ఫ్‌బోర్డు సభ్యులు అధ్యక్షతన ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ షేక్ ఫాతిమా విద్యావేత్త, సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే, సావిత్రి భాయి పూలే సహ ఉద్యోగి అని అన్నారు. ఆమె సోదరి షేక్ మియాన్, ఉస్మాన్ షేక్ ఇంట్లో జ్యోతిరావు పూలే దంపతులు ఉండేవారన్నారు. ఆనాడు ఎంతోమంది అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందచేసే బాధ్యత చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ పాషా, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి



మహబూబాబాద్ రూరల్, జనవరి 09, ప్రభాతవార్త: ఇటీవల నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు మల్లిఖార్జునపై బిజెపి, విహెచ్‌పి, బజరంగధళ్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పార్నంది రామయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిపై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటని, ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి అరెస్టు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, వివిధ సంఘాల నాయకులు కె. ఉప్పలయ్య, సిహెచ్. ఉప్పలయ్య, బి. రఘుపతి, ఎం. వెంకటయ్య, జలగం వీరాస్వామి, టి. యాకమ్మ, కళాకారులు కొమిరె వెంకన్న, ఎస్. వీరాస్వామి, గుగ్గిళ్ల పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయానికి దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 09, ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరో తరగతి ప్రవేశాలకు జవహర్‌లాల్ నవోదయ విద్యాలయానికి 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 31వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అవకాశాన్ని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

గార్ల, జనవరి9 ప్రభాతవార్త: ప్రవేట్, కార్పోరేట్ సంస్థలకు తొత్తులుగా వ్యవహరించకుండా, విద్యారంగానికి అధికనిధులు కెటాయించి బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టికార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలకౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతు రాష్ట్రప్రభుత్వం విద్యారంగంపై చిన్నచూపు చూస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్నపిస్‌రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజనపథకం ఏర్పాటు చేసి అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీఇచ్చారని నేటికి అమలు కావడంలేదన్నారు. ప్రభుత్వ కళాశాలలో మద్యాహ్నభోజనపథకం, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల వంటి ఇచ్చిన హామీలను అమలు చేసిన తరువాతే జిల్లా కేంద్రంలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేనియెడలా పెద్దఎత్తున ఉద్యమాలను ఉదృతం చేస్తామన్నారు. తోకల ఉదయ్‌కుమార్ అద్యక్షతన సమావేశంలో నాయకులు భాస్కరాచారి, తరుణ్, ఉస్సేన్, క్రాంతి, తదితరులున్నారు.

## నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరు

గార్ల, జనవరి9 ప్రభాతవార్త: ప్రజా ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపాలనే కుట్రలతో అక్రమంగా ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాయకులను అక్రమంగా నిర్బందించడంతో ఉద్యమాలను ఆపలేరని ఎన్డీమండల కార్యదర్శి జి.సక్రు పేర్కొన్నారు. న్యూడెమక్రసి భద్రాచలం డివిజన్ కమిటి కార్యదర్శి మోరరవిపై అక్రమ కేసులు బనాయించి నిర్భందించాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గోదావరి ముంపుప్రాంతాల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రవిపై మోపిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు.

## ఎస్సై, కానిస్టేబుళ్ల అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 09, ప్రభాతవార్త: ఎస్సై, కానిస్టేబుళ్ల అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని డివైఎఫ్ఐ నాయకులు మహ్మద్ రజాక్ అన్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా నాయకులను అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులతో మరికొంతమందిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించడం సిగ్గు చేటని వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడం తీరని లోటు



మహబూబాబాద్ రూరల్, జనవరి 09, ప్రభాతవార్త: ప్రతి కుటుంబాలలో పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తులను కోల్పోతే తీరని లోటు ఏర్పడుతుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండలంలోని రెడ్యాల గ్రామంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తల్లి సరోజన దేవి గత ఏడాది క్రితం మృతి చెందగా సోమవారం సంవత్సరికం కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేము నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు బి. రాజవర్ధన్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్త్రాష మహసభలను విజయవంతం చేయండి



గార్ల, జనవరి9 ప్రభాతవార్త: ఈనెల13, 14తేదిలలో హైదరాబాద్ జరిగే టిఎస్‌యుటిఎఫ్ 5వ రాష్ట్రమహసభలను విజయవంతం చేయాలని జిల్లా బాధ్యులు జి.భద్రు, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ కోరారు. మహసభలను జయప్రదం చేయాలని కోరుతు సోమవారం స్థానిక నెహ్రుసెంటర్‌లో సంబందిత గోడపత్రికలను సంఘం నాయకులతో కలిసి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండల బాధ్యులు, జిల్లా బాధ్యులు 5వ రాష్ట్రమహసభలను విజయవంతం చేయుటకు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి వి.భాస్కరరావు, ఉపాద్యక్షులు శివరాంప్రసాద్, డి.స్వర్ణలత, మండల కార్యదర్శి మురళికృష్ణ, అకాడమిక్ కన్వీనర్ సుబ్బారావు, పిజిహెచ్ఎం శ్రీనివాసరావు, ప్రసాద్, స్వప్న, మహెష్, తదితరులున్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా పుష్పయాగం

## -108కిలోలు 21రకాల పుష్పాలతో సంప్రదాయ దుస్తులతో భక్తులు ప్రత్యేక పూజలు

గార్ల, జనవరి8 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని గార్లశ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు దంపతులు ప్రత్యేక సంప్రదాయ దుస్తులు ధరించి 108కిలోల 21రకాల తీరొక్క పుష్పాలతో శ్రీవెంకటేశ్వరస్వామి అమ్మవారలకు పుష్పయాగం చూడటానికి రెండు కళ్ళు సరిపోని విధంగా వైభంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రామాయణం రాముస్వామి, యాదగిరిస్వామి, ఆద్వర్యంలో తొలుత స్వామివారికి, అమ్మవారలకు అభిషేకం జరిపించి, నూతన పట్టు వస్త్రాలు సమర్పించి, గజపూలమాలలతో ఘనంగా అలంకరించారు. వేదమంత్రోత్స రణాలు, భక్తుల గోవిందా హరిగోవిందా ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా అంటూ జయ, జయ ద్వానాలతో



పూజామండపంనకు వేంచేపుచేసినారు. ఈసందర్బంగా విష్ణు సహస్రనామార్చన, విష్ణు సహస్రనామ స్త్రోత్రములు, విష్ణు, లక్ష్మీ అష్టోత్తరాలు, గోవింద నామార్చనలతో, గోవింద నామాలు భక్తులు భక్తిగా పటించారు. 108కేజీల 21 వివిధ తీరోక్క రకాల పూలతో స్వామివారి, అమ్మవారి ముందు భక్తులు శంఖుచక్ర నామం, గోవిందానామం, ఓంకార నామం, స్వస్తిక్ ఆకారాలలో పూలను పేర్చి అలంకరించడం జరిగింది. ఈపుష్పయాగంలో భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, పుల్లఖండం సతీష్ ఉమా, పుల్లఖండం కనకశేఖరం ప్రవీణ, అత్తులూరి సత్యం రమాదేవి, అడ్డగిరి జనార్ధన్ కమల, దంపతులు పురుషులు తెల్లదుస్తులు, స్త్రీలు పసుపురంగు చీరలు సంప్రదాయ పద్ధతిలో ధరించి పూజలో కూర్చోని పుష్పయాగం నిర్వహించారు. చూడతరమా స్వామివారి అమ్మవారల పుష్పయాగం రెండు కళ్ళు సరిపోనివిధంగా నిర్వహించగా భక్తులు కనులార దర్శించి పునీతులైనారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రాంబాబు, కొండ్లె నర్సింహరావు, పి.శ్రీనివాసరావు, కుటుంబరావు, మాళోత్ రాములు నాయక్, పబ్బిశెటిట్టి కళ్యాణ్, జక్కుల పాండురంగారావు, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

ప్రభాతవార్త ప్రతినిధి, మహాబూబాబాద్
మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ సమక్షంలో గాజులగట్టు 10వ గ్రామవార్డు సభ్యురాలు బానోతు విజయవాల్యనాయక్ టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని గూడురు మండలం గాజులగట్టు గ్రామపంచాయతీకి చెందిన వార్డు సభ్యులు బానోతు విజయవాల్య నాయక్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేస్తూ వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ....రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మానుకోట నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌పార్టీ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. నేడు బిఆర్ఎస్‌తో అభివృద్ధి కాదని బావించిన క్రమంలో కాంగ్రెస్ పార్టీ సారధి రేవంత్‌రెడ్డి తోనే అభివృద్ధి సాద్యం అవుతుందని వార్డు సభ్యులు పార్టీలో చేరారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్‌పై ఆసక్తి కలిగిన నాయకులు ఎవ్వరైన పార్టీలో చేరొచ్చని నాయకులను, కార్యకర్తలను అహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గూడురు మండల అధ్యక్షులు కత్తి వెంకటస్వామి, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి యాకుబ్‌పాష, వర్కింగ్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల నాయకులు బుడిగే సతీష్, గాజులగట్టు గ్రామశాఖ అధ్యక్షులు ఎలికట్టె వెంకన్న గౌడ్, వార్డు సభ్యులు సుదర్శన్, జంగం కోమలవెంకన్న, మాజీ సర్పంచ్ దంజయనాయక్, డిఎస్ బాలు నాయక్, డి బాలునాయక్, బోడా శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల బాంబుతోనే చేతికి గాయాలు



బయ్యారం, జనవరి 9, ప్రభాతవార్త
చేపలవేటకోసం ఉపయోగించిన చిన్నపాటి బాంబులతోనే రైల్వే ఉద్యోగి బొందకొల్లు రవి చేతికి తీవ్ర గాయాలైనట్లు గార్ల, బయ్యారం సిఐ బాలాజీ తెలిపారు. సోమవారం ఈ మేరకు సిఐ బయ్యారం పెద్దచెరువు వద్ద జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విలేకరులతో మాట్లాడు తూ....కురవి మండలం గుండ్రాతి మడుగు స్టేషన్ పరిధిలోని రైల్వేగేట్ వద్ద పనిచేసె ఉద్యోగి రవి తోటి ఉద్యోగులు ఉమేష్, రాజు, కొమిరెల్లితో కలిసి ఆదివారం సెలవుదినం కావడంతో చెరువు వద్దకు వెళ్ళారన్నారు. అతరువాత కొమిరెల్లి ఇంటికి వెళ్ళిపోగా మిగితా ముగ్గురు సాయిత్రం చెరువు వద్దనే ఉన్నారు. రవి మలవిసర్జనకు అని వెళ్ళిన సమయంలో శబ్దం వచ్చింది, వెళ్ళి చూడగానే నీటిలో పడిపోయాడని అతని మిత్రులు తెలిపినట్లు తెలిపారు. నీటిలో పడిన రవిని బయటకు తీసి అస్పత్రికి తరలించారన్నారు. చేపలకోసం ఎవ్వరైన అప్రాంతంలో పెట్టిన బాంబును రవి చేతిలో పట్టుకుని వేసె ప్రయత్నంలో ప్రమాధం జరిగిందా ? వారే వేటకోసం బాంబుతో అక్కడికి వెళ్ళి నీటిలో వేసే క్రమంలో బాంబు పెలిందా ? అనే కోణంలో పూర్తి విచారణ చేసి, పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు సిఐ తెలిపారు.

## కనుల పండువగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో దీపోత్సవం

గార్ల, జనవరి9 ప్రభాతవార్త:
శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవారులకు భక్తిశ్రద్ధలతో శ్రీకారనామాలు, శంఖుచక్రాలు, ఓంకారం, స్వస్తిక్, ఆకృతులలో దీపప్రమిదలను వెలిగించి కనుల పండువగా దీపోత్సవం జరిగింది. ప్రతియేటా ఆనవాయితీ ప్రకారం శ్రీలక్ష్మీనారాయణ స్వామి, గోదాదేవి, లక్ష్మీదేవి అమ్మవారులకు ఆదివారం సాయంత్రం ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు భక్తులతో దీపాలు వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. మంగళవాయిద్యాలు వేదమంత్రాల మంత్రోత్స రణాలతో పూలమాలలతో అలంకరించిన పూజామండపంలోకి వేంచేపుచేసినారు. అర్చకులు శ్రీ కారం



నామాలు, శంఖుచక్రాలు, ఓంకారం, స్వస్తిక్ ఆకృతిలో దీప ప్రమిదలను వెలిగించి అమ్మవారులకు లక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించి, మంగళహారతులు అందించారు. భక్తులు పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, పుల్లఖండం సతీష్ ఉమా, పుల్లఖండం విద్యాసాగర్ పార్వతి, అనంతకుమారి, అత్తులూరి రమాదేవి, కొదుమూరి రాకేష్ శ్రావణి, చారుగుండ్ల కిరణ్మయి, కళావతి, విజయలక్ష్మీ, పుల్లఖండం కవిత, పరుచూరి కనకమ్మ, పుల్లఖండం పార్వతి, కంఠం లక్ష్మీ, కర్లపాటి సావిత్రి, అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తిపరవశంతో కుంకుమ పూజలతో పాటు మహిళా భక్తులు దీపాలు వెలిగించి దీపోత్సవంను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అమ్మవారికి మంగళహారతులు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రాంబాబు, జక్కుల పాండు రంగారావు, కొదుమూరి ఝాన్సిలక్ష్మీ, పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతానికి గురై పాడిగేదే మృతి

గార్ల, జనవరి9 ప్రభాతవార్త:
విద్యుత్‌ఘాతానికి గురై పాడిగేదే మృతిచె ందిన విషాధసంఘటన సోమవారం జరిగింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం గార్ల సినిమాహాల్ బజార్‌కు చెందిన షేక్‌బాజీ తమ పాడిగేదేలు మర్రిగూడెం వెళ్ళే మార్గంలోని డబుల్‌బెడ్ రూం ఇండ్ల సమీపంలో మేతను మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై పాడిగేదే మృతి చెందినట్లు తెలిపారు.

## సంతాప సభను విజయవంతం చేయండి

నెల్లికుదురు, జనవరి 9, ప్రభాతవార్త
వెంకన్న సంతాప సభను విజయవంతం చేయాలని న్యుడెమోక్రసీ నెల్లికుదురు ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి అసోద యాకుబ్ తెలిపారు. సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 11న గూడురు లో సిపిఐఎంఎల్ న్యుడెమోక్రసీ నార్తు, ఈస్టు జోన్ తెలంగాణ రిజినల్ కమిటీ సభ్యుదు కామ్రెడ్ వెంకన్న ( విక్రమ్) సంతాప బహిరంగ సభను విజయవంతం చేయడానికి పలువురు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# తొర్రూరు వార్త

## తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలి



నెల్లికుదురు, జనవరి 9, ప్రభాతవార్త
కునాయికుంట తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,మండలంలోని రత్తిరాంతండ ఎంపిటీసి గుగులోతు మదన్‌లాల్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....గత నాలుగు సంవత్సరాలుగా తండాకు రోడ్డు సౌకర్యం లేక కునాయికుంట తండా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు,మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే స్పందించి తండావాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో తండా ప్రజలు పాల్గొన్నారు.

## పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

నర్సింహులపేట, జనవరి 9, ప్రభాతవార్త



నేడు మండల కేంద్రంలో జరుగనున్న శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి మండల ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చౌడారపు శ్రీనివాస్ తెలిపారు. ..పాలకవర్గం అద్యక్షపదవి ఆర్యవైశ్యులు కేటాయించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సోమేశ్వర్‌రావు, ఉపేందర్, సోమన్న, సీతారాములు, వెంకన్న, యుగేందర్, వేణు, నాగన్న, సంతోష్, మహేష్, చౌడారపు విక్రం వివిద గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారామే పిఆర్‌టియు లక్ష్యం



నర్సింహేలపేట, జనవరి 9, ప్రభాతవార్త
ఉపాద్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని మండల బాద్యులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ పాఠశాలలో నూతన సంవత్సర క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిఎచ్ఎస్ ఎచ్ఎం శ్రీలత, సిపిఎస్ ఎచ్ఎం బిక్షపతి, కొండ సంజీవ, రాష్ట, జిల్లా నాయకులు కొండ్రెటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదర్, అనుమాండ్ల వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీను, సీనయ్య, ప్రసాద్, సిఆర్‌పిలు శేషు, కుమార్, ఏకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగాలి

నర్సింహేలపేట, జనవరి 9, ప్రభాతవార్త
ముదిరాజులు రాజకీయంగా చైతన్యవంతులై ఎదుగాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్ అన్నారు. సోమవారం ఇక్కడ మత్స్యశాఖ కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ మండల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు ముదిరాజ్ మండల సభ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మంద వెంకన్న, ఉపాద్యాక్షులుగా జయపురం గ్రామానికి చెందిన రావుల శ్రీను, పెద్దనాగారం గ్రామానికి చెందిన పదిర దేవేందర్, రామన్నగూడెం గ్రామానికి చెందిన బల్ల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌవర అధ్యక్షులుగా ఎడ్ల వీరేందర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగపురం బంజరకు చెందిన నీలం వెంకన్న, కార్యదర్శిగా పడమటి గూడెం గ్రామానికి చెందిన పిట్టల లింగయ్య, వంతడుపల గ్రామానికి చెందిన బోగిని అంజయ్య, మండల కేంద్రానికి చెందిన మంద రామనర్సలు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిట్ల ధనుంజయ్, తొర్రూరు మండల అధ్యక్షులు రమేష్, గంగారబోయిన రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు నరేష్, ఉప్పలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం

*కేసముద్రం, జనవరి 9, ప్రభాతవార్త*

పోలీస్‌శాఖలో నియామకాల్లో భాగంగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులుగా ఉన్నవారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామని, అక్రమ అరెస్టుల ద్వారా తమ పోరాటాలను ఆపలేరని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్ అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో స్టాలిన్‌ను కేసముద్రం పోలీసలు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అభ్యర్థులు నెల రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. కొలువుల జాతరేమో కానీ ఇడి కొలువుల దందాగా మారిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పిస్తూనే మరోవైపు వారికి నష్టం చేసే విధి విధానాలను అమలు చేస్తున్నారన్నారు. అశాస్త్రీయ విధానాలతో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వ్యవహరిస్తున్నదని, అభ్యర్థులకు అన్యాయం జరగకుండా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని అమలు చేయకుండా బోర్డు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికైనా అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని స్టాలిన్ డిమాండ్ చేసారు.





## ఆదివాసీలకు అండగా నిలబడతాం

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామాన్ని అక్కడి నుండి తరలించేందుకు అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకొని ఆ గ్రామ ఆదవాసీలకు అండగా నిలబడతామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ కుంటుంబాల వారు తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ సోమవారం సుధాకర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామం దేశ సా ్వతంత్ర్యానికి ముందు నుండే పొందుబాటు చేసి ఉందని, అయితే నేటి వరకు ఆ గ్రామానికి పక్కా రోడ్డు సౌకర్యంలేని దుర్భర పరిస్థితిలో మగ్గిపోతున్నదన్నారు. విద్యుత్ సౌకర్యం కూడా సరిగా లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా గ్రామాన్నే ఇక్కడి నుండి తరలించేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతున్నారనిపిస్తున్నదని ఆరోపించారు. తిమ్మాపురం గ్రామ సమస ్యలన్నింటి పరిష్కారం జరిగే విధంగా ఆ గ్రామ ప్రజల పక్షాన తుడుందెబ్బ పోరాడుతుందన్నారు.

## పుస్తక పఠనం మానవ మేధోశక్తికి సోపానం

*నల్లబెల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



పుస్తక పఠనం మానవ మోధోశక్తికి సోపానమని మండలంలోని మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల సర్పంచ్‌లు లావుడ్య తిరుపతి చింతపట్ల సురేష్‌లు పేర్కొన్నారు. మేడపల్లి సెకండరి పాఠశాలకు సోమవారం జేడి లక్ష్మినారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పింగిళి కవిత ప్రొజెక్టర్, గ్రంధాలయ పుస్తకాలను, క్రీడా పరికరాలను అందజేశారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలూరు రామచంద్రు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం దాతలు విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను అందజేసి సరస్వతిని అందించి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. మేడపల్లి గ్రామానికి చెందిన కవిత తన సొంత ఊరికి పేద విద్యార్థుల కోసం జేడి లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ద్వారా 60వేల విలువ చేసే సామాగ్రిని, పుస్తకాలను అందజేయడం సంతోషకరమన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఇలా ప్రతి వ్యక్తి పేద విద్యార్థుల పట్ల సహాయం చేయాలని కోరుతూ మేము సైతం సహాయం చేద్దామని ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, సిఆర్‌పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, జనవరి 9, ప్రభాతవార్త*

మండలంలోని లింగగిరి గ్రామ క్రాస్‌రోడ్డులో బాదిత కుటుంబానికి స్థానికులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన జంగిలి పెద్ద రాజు ఇటీవలే గెట్టు తగాద విషయంలో దారుణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు సౌత్ ఇండియాన్ టూర్ బృందం సభ్యులు పెద్ద రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మిత్రులందరి సహకారంతో వసూలైన రూ. 20వేలను వారి కుటుంబానికి అందించారు. గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, సూరిపల్లి సొసైటి డైరెక్టర్లు మల్లం సాగర్, నాంపెల్లి శ్రీనివాస్, మిత్రులు సప్పిడి శ్యామ్, బూరుగు సుధాకర్, వేముల రవికుమార్, కుసుమ శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల్లో జాప్యం తగదు

*ఖానాపురం, జనవరి 9, ప్రభాతవార్త*




మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పనుల్లో జాప్యం ఉండకూడదని అడాల్ట్ ఎడ్యూకేషన్ అండ్ ఎఫ్ఎల్ఎన్ స్టేట్ అబ్జర్వర్ విజయలక్ష్మిబాయి అన్నారు. మండలంలోని బుదరావుపేట, కొత్తూరు గ్రామాల్లో సోమవారం విజయలక్ష్మి బాయి, స్పెక్టోరియల్ ఆఫీసర్ సుధీర్‌బాబుతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మన బడి ప్రణాళికలో భాగంగా ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. అనంతరం పిల్లల పుస్తక పటనాన్ని పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో మంగ్యా, సిఆర్‌పి రమేష్‌తో పాటు బుదరావుపేట సర్పంచ్ ప్రవీణ్, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటి ఎన్నిక

*నెక్కొండ, జనవరి 9, ప్రభాతవార్త*

నెక్కొండ మండలంలోని అప్పాల్‌రావుపేట గ్రామ కాంగ్రెస్ కమిటి నూతన కమిటిని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లస్టర్ ఇంచార్జి పెండ్యాల హరిప్రసాద్ ప్రకటించారు. ఈ సమావేశంలో క్లస్టర్ సభ్యులు అడ్వకేట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, పాల్గొని నూతన కమిటిని ప్రకటించడం జరిగింది. అప్పల్‌రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తిప్పని రమేష్, ఉపాధ్యక్షులుగా యాసం హరికృష్ణ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఉద్గుల రాజేందర్, సంయుక్త కార్యదర్శులుగా మలి కనీరం జిల్లా యాకయ్య, ప్రచార కార్యదర్శిగా నరేష్, కోశాధికారి కర్పూరపు స్వామి, కార్యవర్గ సభ్యులుగా నల్లపు బిక్షపతి మరబాయిన, రాజు, దలదుల యాకయ్య, బీరం వెంకన్న, రావుల రాజు, అప్పల్‌రావుపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఊడుగుల క్రాంతి, ఉప అధ్యక్షులుగా రాపోలు లక్ష్మణ్, ఊడుగుల శ్రీనిధ్, ప్రధాన కార్యదర్శిగా గుద్దేటి రవి, సహాయ కార్యదర్శి దలదుల శ్రీనివాస్, కోశాధికారిగా వడ్డె సురేష్, అప్పల్‌రావుపేట కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఊడుగుల యాకాంబ్రం, ఉపాధ్యక్షులుగా మాలి శంకర్, రావుల రవి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ సురేష్, కార్యదర్శిగా మండ శేఖర్, కోశాధికారిగా దలదుల రాజు తదితర కమిటీలను ఎన్నికున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో పనులు ప్రారంభించిన సర్పంచ్

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*



గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న కిచెన్‌షెడ్లు, డైనింగ్‌హాల్స్, టాయిలెట్ బ్లాకుల నిర్మాణాల పనులను సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ సోమవారం ప్రారంభించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చంద్రుగూడెం ప్రాథమిక పాఠశాల ప్రాంగణాల్లో మంజూరైన ఈ నిర్మాణ పనులను ప్రారంభించడానికి సోమవారం లాంఛనంగా భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరా త్రి సంపత్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, పెసా కార్యదర్శి అయిలబోయిన సమ్మక్క, హెచ్ఎంలు కాంతారావు, రాముడులతో పాటు ఆయా ఎస్ఎంసిల చైర్మన్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల కొనసాగుతున్న వివిక్ష

*గంగారం, జనవరి 9, ప్రభాతవార్త*



సమాజంలో మహిళల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందని, స్త్రీల రక్షణ కొరకు అనేక చట్టాలు చేస్తున్నట్లు పాలకులు చెపుతున్నా అవి ఆచరణలో అమలు కావడం లేదని పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార ్యదర్శి వజ్జ సమ్మక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న పిఓడబ్ల్యు మూడవ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా సోమవారం గంగారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమ్మక్క మాట్లాడారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించలేని పరిస్థితి ఉందన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయని, పాలకులు మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర ధరలను పెంచి ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. పిఓడబ్ల్యు గత ఉద్యమ కార్య క్రమాలను సమిక్షించుకొని భవిశ్యత్ ఉద ్యమ కార్యాచరణ రూపొందించుకునేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు మహిళలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద, రజిత, పోతక్క పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు పరిహారం చెల్లించాలి

*గూడూరు, జనవరి 9, ప్రభాతవార్త*

తెగుళ్ల బారిన పడి మిర్చి పంట నష్టపోయిన రైతుల పంటల వివరాలను సర్వే చేసి వారికి పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తెగుళ్ల బారిన పడిన మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగు చేస్తున్న మిర్చి తోటలకు అనుకోని విధంగా వైరస్ సోకి పంట నష్టపోతున్నారని అన్నారు. తోటలకు వైరస్ ప్రభావం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నదన్నారు. ఒక్కో ఎకరాన రూ.50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడులు పెట్టి మిర్చి తోటలను రైతులు సాగు చేసు ్తన్నారన్నారు. నష్టపోతున్న వారిలో కౌలు రైతులు కూడా ఉన్నారన్నారు. పంట నష్టంపై వెంటనే ప్రభుత్వం సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాన రూ.3లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.



# ఈ నెల 12న మానుకోటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి



**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పాటుచేసుకున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు రాష్ట్ర గ్రామీణ, పంచాయితీ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్‌లు సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయాన్ని, పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ నిర్మాణ పనులు బాగున్నాయని, అధికారులను అభినందిస్తూ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 12న ఉదయం 10 గంటలకు సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని, అలాగే 11 గంటలకు జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రతినిధుల సమక్షంలో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అధికారులు సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, శిక్షణా కలెక్టర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ జాతీయస్థాయి ఛాంపియన్ షిప్‌లో వీఎస్ఆర్‌నగర్ అబ్బాయికి స్వర్ణం

**బచ్చన్నపేట, జనవరి9 ప్రభాతవార్త :**
నాల్గవ జాతీయ పాఠశాల క్రీడాఛాంపియన్‌షిప్ చౌగులే స్టేడియం మడ్గావ్ గోవాలో నిర్వహించగా మండలంలోని వీఎస్ఆర్.నగర్ గ్రామానికి చెందిన కె.జీవన్‌రెడ్డి స్వర్ణపతకం సాధించాడు. నాల్గవ జాతీయ పాఠశాల క్రీడా ఛాంపియన్‌షిప్, చౌగులే స్టేడియం మడ్గావ్‌గోవా కె.జీవన్‌రెడ్డి క్రీడ కబడ్డి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీచే గుర్తింపు పొందిన స్టేడియం చౌగ్లే స్టేడియం




గోవా జాతీయ స్థాయిలో 19ఏళ్లలోపు ఆడింది. నాల్గవ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన కె.జీవన్‌రెడ్డి కబడ్డీ క్రీడలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీచే గుర్తింపు పొందిన స్టేడియం చౌగ్లేస్టేడియం గోవా జాతీయస్థాయిలో 19ఏళ్లలోపు ఆడింది.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**
ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్, డిఆర్వో కూతాటి రమాదేవి తో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో (38) దరఖాస్తులన స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన ప్రలజు సమస్యలతో జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని తెలిపారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి మొదటి విడత కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల్లో మిగిలి ఉన్న పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు అందరూ స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వంద శాతం అప్లై చేసుకొని స్కాలర్‌షిప్ పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనవరి 18 నుండి ప్రారంభించనున న్ని రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయుటకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిటిడిఓ దేశరాం, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం. ప్రకాశ్, బీసీ డెవలప్‌మెంట్ అధికారి లక్ష్మణ్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి పి. భాగ్యలక్ష్మి, ఎస్సీ కార్పోరేషన్ అధికారి తుల రవి, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి టి. అరవింద్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ అధికారి కె. బాబురావు, డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ అధికారి వెంకట రమణాచారి, డిఐఏఓ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పాస్‌బుక్‌తో భూ ఆక్రమణ

## ప్రజావాణిలో భూ బాధితుల వినతి

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**
ఇటీవల మహబూబాబాద్ పట్టణానికి సంబంధం లేని వ్యక్తులు ఖాజీపేట దర్గా ప్రాంతానికి చెందిన కొంతమంది జిల్లా కేంద్రంలోని తాళ్లపూసపల్లి రోడ్డులోని ఇందిరా కాలనీ ప్రాంతంలో సర్వే నెం.549/2లో గత కొన్ని సంవత్సరాల క్రితం కొండయ్య అనే వ్యక్తి వద్ద నుండి జిపిఏ ద్వారా ఎండి అబ్దుల్ రహీమ్ అనే వ్యక్తి సుమారు 9 ఎకరాల భూమిని అతను ఎవరికైనా అమ్ముకొనుటకు సర్వ అధికారాలు ఇవ్వనైనది. ఆ తరువాత రహీమ్ సదరు భూమిని ప్లాట్లుగా విభజించడంతో, అతని వద్ద నుండి కొంతమంది వ్యక్తులు గజాల చొప్పున అప్పుడున్న ధర ప్రకారం కొనుగోలు చేశారు. ఇందులో కొంతమంది భూమి కొనుగోలు చేసిన వ్యక్తులు వారికున్న స్థోమత ప్రకారం కొన్ని ఇల్లు నిర్మించుకోగా మరికొంతమంది కొనుగోలు చేసిన భూమి చుట్టూ హద్దులు కూడా ఏర్పరచుకున్నారు. ఇదంతా జరిగి సుమారు 30 సం॥లు కావస్తుంది. రహీమ్ వద్ద ఇళ్ల ప్లాట్ల కోసం భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు వారి పేర్ల మీద అప్పటి గ్రామ పంచాయితీ పేరు మార్పిడి చేసుకున్నారు. ఇదంతా కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి సమస్య లేకుండా సాగుతున్న క్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ, జిల్లా కేంద్రం అయిన తర్వాత సంబంధం లేని వ్యక్తులైన ఖాజీపేట ప్రాంతానికి చెందిన జకియా సుల్తానా, ఎండి. అబ్దుల్ ఖాదర్‌లకు అప్పటి రెవెన్యూ అధికారులు చేతివాటాకు మరిగి 2018లో బై నెంబర్ల పేరుతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పొంది అదే భూమిని గతంలోనే మరో వ్యక్తికి అమ్మకాలు కూడా జరిపారు. అయినప్పటికీ జకియా సుల్తానా మరో సారి తన పాస్ పుస్తకము పోయిందని తహశీల్దారు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోగా మళ్లీ అధికారులు సుల్తానా పేరు మీద మరోసారి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేశారు. ఇదంతా ఎలాంటి విచారణ చేయకుండా జారీ చేసినట్లు భూ బాధితులు ఆరోపించారు. అందుకు తమకు న్యాయం చేయాలంటూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకున్నారు.



# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ములుగు, జనవరి 9, ప్రభాతవార్త :**
వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్-2023 ను ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డిఆర్వో కూతాటి రమాదేవి, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, డీపీఆర్వో రఫిక్, వార్త ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఇందిరా దేవి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి



**భూపాలపల్లి, జనవరి 09, ప్రభాతవార్త**
ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం సంబందిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు.

# ప్రజావాణికి అధికారులు సమయాభావం పాటించి హాజరుకావాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజావాణికి ప్రతీశాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల సమక్షంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూశాఖ 42, డీఆర్‌డీవో 4, ఇరిగేషన్2, డీపీవో 4, మొత్తంకలిపి 66దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని వారికి సమాధానాలు పంపాలన్నారు. ప్రజావాణికి ప్రతీశాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా సమయాభావం పాటించి హాజరుకావాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఎస్డీసీ రాధిక,సీపీవో ఇస్మాయిల్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ పాల్గొన్నారు.